తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శుక్రవారం డిసెంబర్ 5 2025 | సంపుటి :03 | సంచిక :155 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

- ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.
- దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

పేజి 2లో

## ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

- ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి.

పేజి 2లో ▶

## 'అదనపు సిబ్బందిని తీసుకోండి'..
### బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ 'సుప్రీం' సూచన

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.
- పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి.

పేజి 2లో ▶

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు



### ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్‌బస్ తీసుకొస్తా: రేవంత్‌రెడ్డి

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

## రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన




## దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ:
### మంత్రి కొల్లు రవీంద్ర



2లో

- జగన్‌పై విమర్శలు: మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దుష్ప్రచారం చేయడం వై.ఎస్. జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని, ఆయన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని విమర్శించారు.
- విషం చిమ్మే ప్రయత్నం: రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే, జగన్ విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
- నిందితుల సమర్థన: నకిలీ మద్యం కేసు నిందితుడు జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసు నిందితుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

## రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?



2లో

## ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా




హైదరాబాద్: ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ పిటిషన్లపై కౌంటర్ దాఖలుచేసిన అతని తరఫు న్యాయవాదులు నాంపల్లి కోర్టులో వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక కేసులో రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 8 రోజుల పాటు విచారించారని కోర్టుకు తెలిపారు.

పేజి 2లో ▶

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి
### : వెంకయ్య నాయుడు



2లో

- తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు: ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా, తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరగా, వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది రామోజీరావుకు ఘన నివాళి

## 77 డీడీవో ఆఫీసులు ప్రారంభం

### ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధి శాఖ పని: పవన్

### 10 వేల మందికి పదోన్నతులు పంచాయతీరాజ్ పటిష్ఠానికి ఐటీ వింగ్ - పవన్ కల్యాణ్



చిత్తూరు: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

"77 డీడీవో ఆఫీసులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రజలకు సేవలందించడానికి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇవి ఉపయోగపడతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు అందించాం. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం"అని పవన్ అన్నారు.

2లో

## 5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం:

- పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.
- పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై బీఆర్‌ఎస్ నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న క్రమంలో, కేటీఆర్ జీడిమెట్ల పారిశ్రామికవాడలో హమాలీలతో మాట్లాడారు.
- ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.
- పోరాటం, డిమాండ్: రూ. 5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఈ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతామని, ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి.

పేజి 2లో ▶



తెలుగు-వెలుగు
శుక్రవారం డిసెంబర్ 5 2025

# సంపాదకీయం

## ఆఖరి అంకంలో సాయుధ పోరాటం

హిడ్మా ఎన్‌కౌంటర్, పెద్ద ఎత్తున మావోయిస్టుల అరెస్టులు, లొంగుబాట్లతో పీపుల్స్‌వార్/మావోయిస్టు పంథా ముగింపు దశకి వచ్చింది. చరిత్ర పునరావృతమైనట్లయింది. 1968లో విజయవాడలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, కొల్లా వెంకయ్య తదితరుల నాయకత్వంలో వెలసిన ఏపీసీసీసీఆర్ ద్వారా సాయుధ పోరాట పంథాకు జరిగిన అంకురార్పణ శ్రీకాకుళం, వరంగల్, జగిత్యాల, ఇంద్రవెల్లి మీదుగా దేశమంతా పాకింది. ఈ క్రమంలో సీపీ గ్రూప్, పీపుల్స్‌వార్, లిన్‌పియావో/ రెడ్‌ఫ్లాగ్ (రవూఫ్), పైలా గ్రూప్, జీవీ గ్రూప్, ఫణిబాగ్చి వర్గం, కేఆర్ గ్రూప్, జనశక్తి, చలమన్న గ్రూప్, ఆర్‌వోసీ%–% అలా చీలికలు పీలికలవుతూ ఝార?ండ్ అడవుల్లోని ఎంసీసీతో కలిసిపోయింది. ఒక సమయంలో నేపాల్‌లోని ప్రచండ వర్గం నుంచి శ్రీలంకలోని ఎల్‌టీటీఈ వరకు సంబంధాలు పెట్టుకుని రెడ్ కారిడార్ ఏర్పరిచింది.ఏదో ఒక నాటికి దుర్భేద్య స్థావరాలు అవసరమవుతాయనే కొండపల్లి సీతారామయ్య దూరాలోచన మేరకు వింధ్యారణ్యాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో వైద్యులు, టీచర్ల రూపంలో 1980ల నుంచే బేస్ ఏర్పరచుకున్నారు. ఆ స్థావరాలే ఇప్పటిదాకా ఉద్యమ నాయకత్వాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. ఒకానొక సమయంలో అసలీ దావానలాన్ని ఆపగలమా అనే సందేహం పాలకవర్గాల్లో కలిగింది. కానీ ఊహించని స్థాయిలో విరుచుకుపడిన టెక్నాలజీ కారణంగా, ఆత్మరక్షణ వ్యూహాలతో ఉద్యమ విస్తరణ వెనుకబడడంతో సాయుధ పోరాటం చివరికొక అనాథలా ముగియడం సామాజిక విషాదం.

భారతదేశంలో సాయుధ పోరాటాలు, మావోయిస్టు పార్టీ పాత్రలపై ఏదో ఒక రోజు సమగ్ర చరిత్ర లిఖితమవుతుంది. ఈ ఉద్యమం మిగిల్చిన నెత్తుటి మరకలు, త్యాగాలు, అరాచకాలు, అన్నివైపులా జరిగిన ప్రాణనష్టం, క్రమేపీ కుంచించుకుపోయిన మేధావి వర్గం పోషించిన పాత్ర, జరిగిన వాగ్వాదాలు, పంథాల మధ్య ఘర్షణలు ఎలాగూ అక్షరాలకెక్కుతాయి. అరవయ్యేళ్ల సాయుధ పోరాట ఆలోచనా స్రవంతిలో, కీలక సమయాల్లో జరిగిన నిర్ణయాల గురించి విపులంగా పరిశోధిస్తే, తప్పొప్పులను తూకం వేసుకోవడమే కాక, రాబోయే తరాల ఆలోచనలకు ఒక దిక్సూచి దొరుకుతుంది.

చైనాను మావో నడిపిన రోజుల్లో ముందడుగు (గ్రేట్ లీప్ ఫార్వర్డ్), సాంస్కృతిక విప్లవం పేరిట జరిగిన అరాచక ఆలోచనలు, సాయుధ పోరాటాలని అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యాలన్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో సాయుధ పోరాటానికి పునాది వేసి, రాళ్లు పేర్చింది అప్పటి 'గ్యాంగ్ ఆఫ్ ఫోర్.' అలా విదేశీ ఉత్ప్రేరకాల మూలాలున్నప్పటికీ, చారు మజుందార్, వెంపటాపు సత్యం, కొండపల్లి సీతారామయ్య లాంటి అతి సాధారణ వ్యక్తులు అన్ని లక్షల మందిని సాయుధ విప్లవం వైపు, అజ్ఞాత జీవితం వైపు, త్యాగాలు, మరణాల వైపు నడిపించగలిగారంటే, అప్పటి ప్రధాన రాజకీయ స్రవంతి, పాలనా యంత్రాంగం, ప్రజల సమస్యలు, ఆలోచనల పట్ల ఎంత గుడ్డితనంతో వ్యవహరించాయో అర్థమవుతుంది.

మావో బతికుండగానే నక్సల్బరీ వసంత గర్జన కలకత్తా వీధుల్లో శవమై తేలింది. శ్రీకాకుళ రైతాంగ పోరాటం అనుకోకుండా జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌తో నిశ్శబ్దమైపోయింది. చంద్ర పుల్లారెడ్డి మరణానంతరం కూడా పరిమిత హింసతో ఆ గ్రూపు కొనసాగింది. కానీ పోలీసులతో తలపడడానికి, కవ్వింపు చర్యలకు దూరంగా ఉంది. కానీ వీటన్నిటికీ నేపథ్యంలో కొండపల్లి మొదలెట్టిన పీపుల్స్‌వార్ గ్రూప్ మొదటి నుంచీ దూకుడుతనాన్నే ప్రదర్శించింది. మరి గతంలో వచ్చి పోయిన పాలపొంగుల్ని, వాస్తవ విప్లవ పరిస్థితుల్ని సరిగ్గానే అంచనా వేసిందా? 1976లో మావో మరణానంతరం గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌ని తరిమికొట్టి, డెంగ్ నాయకత్వంలో చైనా పూర్తిగా సంస్కరణవాదం వైపు మళ్లడాన్ని ఏ మాత్రం సరిగ్గా అర్థం చేసుకుంది? ఎమర్జెన్సీలో జరిగిన అణచివేతకు ప్రతీకారంగా యువ విప్లవకారులు అరాచక హత్యల వైపు మళ్లినప్పుడు మేధావి వర్గం ఏ మేరకు గైడ్ చేసింది? భారత రాజకీయాల్లో భార్గవ కమిషన్ల వాతావరణం శాశ్వతమనుకున్నారా?అతివాద, మితవాద వర్గాల ఘర్షణల్లో ప్రతిసారీ అతివాదులదే పైచేయి అయింది. అతివాదాన్ని సమర్థించే మేధావి వర్గ పరిమాణం కృశించిపోతుండగా, మితవాద మేధావులు క్రమేపీ విత్‌డ్రా అయిపోయారు. 1990 సోవియట్ యూనియన్ పతనం నుంచి నేర్చుకున్నదేమిటి? చరిత్ర గమనాన్ని గుర్తించారా? కొండపల్లిని బహిష్కరించడం, తర్వాత వరుసగా కర్నూలులో కన్నబీరన్, గుంటూరులో బాలగోపాల్ నిష్క్రమణ... సాయుధ పోరాటాన్ని ఏ దుస్సాహసాల వైపు నడిపించాయి?ఒక పక్క ఎన్నికలు బహిష్కరించమని పిలుపులిస్తూ, పోలింగ్ స్టేషన్ల మీద దాడులు చేస్తూ, బ్యాలెట్ బాక్సులు ధ్వంసం చేస్తూ, ఇంకో పక్క 1983, 85 ఎన్నికలలో ఎన్టీఆర్‌ను, 1989లో చెన్నారెడ్డిని, 1994లో మళ్లీ ఎన్టీఆర్‌ను సమర్థించి, 1999, 2004లో తెలుగుదేశానికి బద్ధ వ్యతిరేకంగా పనిచేసి ఏం సాధించారు? వీళ్లతో ఎప్పటికయినా ప్రమాదమే అని అన్ని ప్రధాన పార్టీలకూ సంకేతాలివ్వడం తప్ప! తీరా 2009 నాటికి ఎన్నికలలో ఏ ప్రభావమూ చూపలేని పరిస్థితికి దిగజారిపోయారు.

1995లో ఉత్తర తెలంగాణను విముక్త గెరిల్లా ప్రాంతంగా ప్రకటించుకుని, ప్రత్యేక తెలంగాణకు పిలుపునిచ్చారు. దాన్ని వీవీ, బాలగోపాల్, కోదండరామ్, హరగోపాల్, గద్దర్‌లు విస్తృతంగా ప్రజల్లోకి, విద్యార్థుల్లోకి తీసుకెళ్లారు. కానీ తీరా తెలంగాణ ఏర్పడే నాటికి ఆ ప్రాంతాల్లో సాయుధ పోరాట దళాలే కనుమరుగైపోయి, పొరుగు రాష్ట్రాల్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి. మరి ప్రత్యేక తెలంగాణ పోరాటం ఏ దోపిడీ వర్గాల ప్రయోజనం కోసం చేసినట్టు?

## రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లు వారం రోజులుగా పనిచేయడం లేదు. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్‌ను క్లిక్ చేస్తే గేమింగ్ అప్లికేషన్‌కు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. వాటి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్‌ను ఐటీ బృందం సమీక్షిస్తోంది.

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి

మొదటి పేజీ తరువాయి

మచిలీపట్నం: తెలుగు చదువుకుంటేనే ఏపీ, తెలంగాణలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న 'కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు.

"ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే.. అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకుని పాలన చేశారు. మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ బోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి.. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి" అని వెంకయ్య నాయుడు అన్నారు.

## దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ:

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

" పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## 5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ పర్యటించి హమాలీలతో మాట్లాడారు. ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటికొచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవాలన్నారు. రూ.5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు. "రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం. ఆషాఢం సేల్ వంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామికవేత్తలు మోసపోవద్దు. రేవంత్‌రెడ్డి భూకుంభకోణంలో మీరు భాగం కావొద్దు. మా ప్రభుత్వం వచ్చాక ఆ భూములు వెనక్కి తీసుకుంటాం. రేవంత్‌రెడ్డి అవినీతి అనకొండ. దిల్లీకి మూటలు పంపేందుకు.. దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారు. ఎవరి ప్రయోజనాల కోసం భూములను ధారాదత్తం చేస్తున్నారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఒకే రకమైన కేసులో మళ్లీ కస్టడీ కోరతున్నారని, నిందితుడికి బెయిల్ రాకుండా పోలీసులు చూస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. తండేల్, కుబేర సినిమాల పైరసీ కేసులకు సంబంధించి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రేపటికి వాయిదా వేసింది. మరోవైపు రవి బెయిల్ పిటిషన్లపైనా వాదనలు ముగియడంతో తీర్పు రేపటికి వాయిదా పడింది.

## ఆదిలాబాద్‌కు వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం–అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేడ్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల

ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు.

రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

## రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

మొదటి పేజీ తరువాయి




రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన వేళ ఇరుదేశాల మధ్య పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

ఈ జలాంతర్గామి కోసం దాదాపు పదేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. కానీ, ధర విషయంలో ఇన్నాళ్లు సయోధ్య కుదరలేదు. పుతిన్ పర్యటన వేళ ఈ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. రెండేళ్లలో రష్యా దాన్ని భారత్‌కు అందించనున్నట్లు సమాచారం. ఇటీవల భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి మాట్లాడుతూ.. త్వరలో ఓ అటాక్ సబ్‌మెరైన్ సేవల్లోకి రానున్నట్లు తెలిపారు. నావికాదళంలో ఇప్పటికే ఉన్న రెండింటి కంటే అది పెద్దదని తెలిపారు. అంతకు మించి వివరాలేమీ వెల్లడించలేదు.

## ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

మొదటి పేజీ తరువాయి




దేశంలోని కీలకమైన విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతోంది. ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఈ సంస్థకు చెందిన దాదాపు 300కు పైగా విమానాలు రద్దు కావడం గమనార్హం .

పౌర విమానయాన మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం.. ఇండిగో రోజుకు మొత్తం 2,200 విమానాలను నడుపుతోంది. వీటిల్లో డిసెంబరు 2న కేవలం 35% మాత్రమే సరైన సమయానికి నడిచాయి. ఇక అదేరోజు ఇండిగో కంటే మెరుగ్గా ప్రభుత్వ అధీనంలోని అలయన్స్ ఎయిర్ సంస్థ విమానాలే 38% సరైన సమయానికి ప్రయాణించాయి. ఇటీవల ఇండిగోకు సంబంధించిన విమానాలు రద్దీ అవడం, లేదా ఆలస్యం కావడం ఎక్కువయ్యాయి. వీటిలో దిల్లీ– ముంబయి, దిల్లీ– బెంగళూరు, ముంబయి– బెంగళూరు వంటి కీలక మార్గాల్లో ప్రయాణించేవే ఎక్కువగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. చిన్నచిన్న సాంకేతిక సమస్యలు, ప్రతికూల వాతావరణం, విమానాశ్రయాల్లో రద్దీతో పాటు సిబ్బంది కొరత వల్ల ఇలా జరుగుతుందని విమానయాన సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

100కు పైగా ఇండిగో విమానాల రద్దు

బుధవారం దిల్లీ ఎయిర్‌పోర్టులోనే దేశీయ, అంతర్జాతీయంగా నడిచే 38 ఇండిగో విమానాలు రద్దయ్యాయని అధికారులు తెలిపారు. ముంబయి విమానాశ్రయంలో కూడా దాదాపు 33 విమానాలది ఇదే పరిస్థితి అని వెల్లడించారు. మొత్తంగా గత రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా 300కు పైగా విమానాలు రద్దయినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించనున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఇక, విమానాల ఆలస్యం నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఎయిర్ సేవా పోర్టర్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క రోజులోనే ఇండిగో సంస్థపై 100కు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలుస్తోంది. పైలట్ల కొరతే దీనికి ప్రధాన కారణమని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. కొనసాగుతున్న రద్దీలను పరిశీలిస్తున్నామని, సమస్యను పరిష్కరించేందుకు సంస్థతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. దీనిపై విచారణ జరుపుతామని వెల్లడించింది.

## 'అదనపు సిబ్బందిని తీసుకోండి'..

### బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ 'సుప్రీం' సూచన

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."బీఎల్‌వోలు పనిభారం, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే.. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోవచ్చు. వారి పని గంటలు తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవడాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎస్ఐఆర్ విధుల నుంచి తమను మినహాయించాలని ఎవరైనా కోరితే.. అటువంటి కేసులను విడివిడిగా పరిశీలించి, వారి స్థానంలో మరొకరిని భర్తీ చేయొచ్చు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చు" అని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం 'ఎస్ఐఆర్' ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 5.32 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో బీఎల్‌వోలు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బూత్ స్థాయి అధికారులపై పని ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, అందుకే అనారోగ్యం బారినపడుతున్నారని ఆరోపిస్తున్నారు.

## జనంతో మనం సీఎం సభ విజయవంతం
## ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క



**మంచిర్యాల విభాగం తెలుగు డిసెంబర్ 4 :** ఆసిఫాబాద్: తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహించిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని మరోసారి నిరూపించారు.పారదర్శక పాలన, సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమానంగా తీసుకువెళ్తూ ప్రతి కుటుంబం దాకా చేరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా పాలన ఎలా ఉండాలో చూపిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.సభ విజయవంతానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురికి జైలు శిక్ష



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి మజ్జి వంశీకృష్ణ మూడు రోజులు జైలు శిక్ష విధించినట్టు ఎస్సై శ్రీను నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నేరం కింద 185 ఎంవి ఏసీటీ ప్రకారం జైలు శిక్ష విధించినట్టు పేర్కొన్నారు.కాగా మద్యం సేవించి వాహనాల నడపడం వలన తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు.కనుక మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో ఎస్ ఐ హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం):** రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, అదేవిధంగా మందులు సరిగ్గా ఇవ్వడంలేదని గ్రామ ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.దీంతో గురువారం అనపర్తి మండలం రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆ సమయం లో కేవలం ఐదు మంది మాత్రమే సిబ్బంది ఉండటంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కూడా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు చాలా పేలవంగా ఉందని ముఖ్యంగా అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకునే స్థాయిలో ఉన్నత అధికారులు లేరని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి ప్రజల ఆరోగ్యం పరిరక్షించాలని ప్రయత్నం చేస్తుంటే అధికారుల నిర్లక్ష్యంతో వ్యవస్థ నిర్వీర్యం అయ్యే పరిస్థితిని ఏర్పడిందని ఇటువంటి పరిస్థితిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి హెచ్చరించారు. రామవరం ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో 16 మందికి ఐదు మంది మాత్రమే ఉండటం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేయడం తో పాటు ఉపేక్షించేది లేదని అన్నారు.

## అనపర్తి లో ఘనంగా హనుమద్వ్రతం





**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** అనపర్తి బ్రాహ్మణ రేవులో కొలువు తీరిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి బుధవారం హనుమద్వ్రతం పురస్కరించుకుని పురోహితులు నాగదేవర వెంకటేశ్వర్లు వాసు శర్మ ఆధ్వర్యంలో పండితులతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.32 రకాల ద్రవ్యాలతో భక్తుల స్వహస్తాలతో శ్రీ ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహానికి వేదమంత్రాలు నడుమ అభిషేకం జరిగింది.తొలుత ఉదయం నుంచి సామూహిక పూజా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి పెద్ద ఎత్తున అభిషేకం నిర్వహించారు.స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పిఠాపురం దత్త క్షేత్రం నుండి పాదుకలు:మల్లిడి సత్యనారాయణ రెడ్డి



అనపర్తి శివారు కొత్తూరు కెనాల్ రోడ్డు లో గల ఆర్ కె ఎగ్ గొడౌన్ ఆవరణలో ఉన్న దత్తాత్రేయ క్షేత్రానికి దత్త పాదుకలు తీసుకు రావడం జరిగిందని దత్త గురుస్వామి డాక్టర్ మల్లిడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.గురువారం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పిఠాపురం దత్త క్షేత్రము నుండి విశిష్ట మహత్యం కలిగిన దత్త పాదుకలు తీసుకు రావడం జరిగిందని చెప్పారు. నేడు (గురువారం) దత్త జయంతి సందర్భంగా క్షేత్రంలో విశేషమైన హెూమ కార్యక్రమాలు జరుగుతున్నాయని దత్త భక్తులు క్షేత్రాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన పార్టీ. మత రాజకీయాలతో ఆ విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నది బిజెపి మాత్రమే...

- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అన్ని రంగాల్లో బలమైన మార్పులు తీసుకొస్తూ తెలంగాణను 2047 నాటికి దేశంలోనే ముందంజలో నిలపడం కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. కరుడుగట్టిన హిందుత్వవాది సీఎం రేవంత్ రెడ్డి వారు మాట్లాడింది భావజాలం గురించి మతం గురించి కాదనీ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తోందని అన్నారు. బీజేపీ వాళ్ళకి ఏందంటే వాళ్ళు రేవంత్ రెడ్డి చెప్పిన దాంట్లో పాజిటివ్ తీసుకోకుండా దాన్ని ముక్కలు చేసి ప్రజల మనసుల్లో చెడు భావాన్ని నింపి రెచ్చగొట్టి మరొకసారి రాజకీయ లబ్ధి పొందుదామని ప్రయత్నం తప్ప వారి ప్రయత్నం ఉదాప్రయాస అని అన్నారు. కొంతమంది క్షమాపణ చెప్పాలని, కొంతమంది దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారనీ, హిందూత్వ ద్రోహి అంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతు నా విషయాలను సమాజంలో మనం జీవిస్తున్న విధానంలో మాట్లాడాడు అన్నారు. ఇంకా ఆయన ప్రాక్టికల్ గా ఒక ఉదాహరణ చెప్పారనీ నేను పీసీసీ అధ్యక్షుడిని అయినప్పుడని రేవంత్ రెడ్డి ఉదహరిస్తూ, ఆరోజు నన్ను అందరూ వ్యతిరేకించారనీ నేను అందరి ఇళ్లల్లోకి వెళ్లి చేతులు జోడించి సహకరించమని కోరాన నీ ఈ రోజు అందరూ సహకరించి, మా నాయకులందరూ కాంగ్రెస్ పార్టీ కలిసికట్టుగా సహకరించి ఒక దుర్మార్గ పాలనను అంతమొందించి ఒక ప్రజా పాలనని ఆవిష్కరించిందని సీఎం చెప్పారని అన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధానమే సమాజం మీద విషం కక్కే విధానం అని పార్టీ నాయకులకి, ఆ మాట్లాడే హి సో కాల్డ్ హిందుత్వ వాదులకి, హిందూ మతం మీద, హిందూ ధర్మం మీద గౌరవం లేదనీ కాబట్టే రేవంత్ రెడ్డి హిందూ ధర్మాన్ని, జీవన విధానాన్ని ఆయన అనుభవించిన విధానాన్ని కలిపి చెప్తే తట్టుకోలేకపోయారు అన్నారు. మీరు మాట్లాడితే రాముడు కాదు, మేమందరం కూడా రాముడు భక్తులమే, మేమందరం కూడా హిందువులమే, మేమందరం హిందూ జీవన విధానంలో జీవిస్తున్న వ్యక్తులమే అని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ నుంచి మొదలుకొని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, అన్ని వ్యవస్థలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నార నీ ఆరోపించారు. భవిష్యత్తులో ప్రశాంతంగా తెలంగాణలో బతకగలుగుతామని ప్రపంచ దేశాలకి, అనేక రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తుంటే ఆయన మాట్లాడిన మంచి మాటల్ని, మాట్లాడిన హితబోధని, అనుసరించుకున్న జీవితాన్ని మీరు తప్పుగా చిత్రీకరించి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని సత్యం శ్రీరంగం అన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎసిపి



**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 4 :**
రామగుండం సీపీ మరియు మంచిర్యాల డిసిపి ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి మరియు సి ఐ తాండూర్ కన్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ అయినా నాయికంపేట పోలింగ్ స్టేషన్ను విసిట్ చేసి నాయకంపేట గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రాబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్లలో ఎవరైనా పోటీ చేసుకోవచ్చు ప్రతి ఒక్కరు కూడా వారి ఓటు హక్కును నిర్భయంగా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవచ్చు అంతేగాని ఎవరైనా ఓటర్లను భయపెట్టడం గాని పోటీ చేసే అభ్యర్థులను భయపెట్టడం లాంటివి చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎసిపి హెచ్చరించినారు మరియు ముఖ్యంగా యువకులు ఎన్నికలకు సంబంధించిన గొడవలలో ఉన్నట్లయితే వారి మీద కేసులు నమోదు చేయబడతాయి భవిష్యత్తులో వారికి ఉద్యోగం కోసం అప్లై చేసుకున్నప్పుడు ఉద్యోగం రాకుండా పోతుంది కావున ఎటువంటి గొడవల లో తలదూర్చవద్దని ఏసిపి తెలియజేసారు మరియు ప్రతి ఒక్క ఓటరు నిర్భయంగా ఓటు వేసేందుకు తగిన బందోబస్తు పోలీస్ శాఖ తరపు నుంచి ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేసినారు ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయవలెనని బెల్లంపల్లి ఏసీపీ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ దేవయ్య మరియు కన్నపల్లె ఎస్సై భాస్కర్ రావు, కన్నెపల్లి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


## శ్రీ దత్త జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు ,హెూమములు

- భక్తజన సందోహంతో కోలాహలంగా మారిన సాయిబాబా మందిరం





**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 4 :**
మంచిర్యాల జిల్లా కేంద్రం సాయిబాబా మందిరంలో గురువారం దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా అర్చకులు ధీరజ్ శర్మ మహారాజ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించడం జరిగినది. ఉదయం కాకడ హారతి, గణపతి పూజ ,బాబా వారికి దత్తాత్రేయ స్వామి కి పంచామృతాలతో రుద్రాభిషేకము, నూతన వస్త్రాలంకరణ, దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమంలు, ఉదయం 9 గంటలకు లక్ష్మీ గణపతి, దత్త సాయి, నవగ్రహ ,మృత్యుంజయ హెూమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. సాయి భక్త బృందం వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమంలో తన్మయంతో భక్తులు నృత్యం చేశారు, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ దత్త జయంతి సందర్భంగా సాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు ,హెూమములు నిర్వహించామని ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .వారందరికీ సాయిబాబా, దత్తాత్రేయ స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు .ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సాయంత్రం సంధ్య హారతి అనంతరం సారపాక పురవీధుల్లో సాయిబాబా వారి పాదుక సేవ, పల్లకి సేవ, కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు ధన రూపంలో గానీ వస్తు రూపంలో గానీ సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధిలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం....పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నిబద్ధత, సౌమ్యత, ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన అజాతశత్రువు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో గురువారం రోశయ్య చిత్రపటానికి టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాధారణ జీవనం, ఉన్నత ఆచరణతో రాష్ట్ర రాజకీయాలకు నాణ్యత తీసుకువచ్చిన రోశయ్య ఆర్థిక క్రమశిక్షణ, ప్రజాహిత నిర్ణయాలు, నైతిక పాలనకు ప్రతీక. ఆయన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, పార్టీ పట్ల చూపిన అంకితభావం ఈ తరానికి కూడా మార్గదర్శకమే. ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ, ప్రజాసేవ, బాధ్యతాయుత పాలన, నైతిక రాజకీయాలు అనే ఆయన చూపిన మార్గంలో కట్టుబడి ముందుకు సాగుతున్నాం అని అన్నారు.



## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

**మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్-4 :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,ఇతర అధికారులతో కలిసి హాజరైనారు.దాంతో రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.అనంతరం తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు.రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని,రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఆ మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
శుక్రవారం డిసెంబర్ 5 2025

# ప్రజా సహకారంతో...రామగుండం అభివృద్ధి






- రెండేళ్లలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్
- ఖనిలో అభినందన సభ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 04:** విమర్శలు.. ఆరోపణలకు బెదిరేది లేదని.. దశాబ్దాలుగా ఊహించని అభివృది.. రామగుండం నియోజకవర్గం లో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో రూ. 1000 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి రెండు సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ వేలాదిమంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్ల విస్తరణ పనులు దూసుకుపోతున్నాయి అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో.. వారి సహకారంతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నానని చెప్పారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా , మెడికల్ హబ్బుగా తీర్చిదిద్దడం తన ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. రామగుండం పట్టణంలో 800 మెగా పట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సుము కథ వ్యక్తం చేసిందన్నారు. ఎంత విమర్శిస్తే అంత అభివృద్ధి వైపు దూసుకుపోతానని తేల్చి చెప్పారు.నియోజకవర్గ ప్రజలు కోరుకున్న రీతిలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాలకుర్తి మండలంలో450 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలోని యువత భవిష్యత్ తరానికి బంగారు బాటలు వేస్తానని ఇది నా బాధ్యత అని ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఇబ్బందులు చేసిన.. ఎన్ని విధాలుగా ఆరోపణలు చేసిన రామగుండం అభివృద్ధి తన ముందున్న ప్రధాన కర్తవ్యం అని నొక్కి చెప్పారు. అభివృద్ధి చేతగాని ప్రతిపక్ష పార్టీ నేతలు చేసే ఆరోపణలకు భయపడేది లేదన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికత కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సింగరేణి సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అన్ని మతాలకు సంబంధించిన దేవాలయాలను ఊహించని రీతిలో నిర్మాణం చేసి చూపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, మాజీ మేయర్ అనిల్ కుమార్, నేతలు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దీటి బాలరాజు, గట్ల రమేష్, పాతిపెల్లి ఎల్లయ్య, ముస్తాఫా, వేలాది

## దీప్తి శ్రీనగర్లో మహా పడిపూజ...
## ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మియాపూర్ దీప్తిశ్రీ నగర్లో గురువారం అయ్యప్ప స్వామి భక్తుడు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. స్వామివారికి జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా స్వాములకు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, ఉదయ్ కిరణ్ ,వాసు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్యకర్తలను స్వాగతించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

-గార్లాపల్లి గ్రామ BRS అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ లో చేరిక
-మంత్రి దామోదర్ రాజనర్సింహా చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక




**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలోని మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామ BRS పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప , మాజీ సర్పంచ్ నాగేందర్ పటేల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఇదిలా ఉండగా మరోవైపు అందోల్ నియోజకవర్గం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలంలో ఏంతో ప్రతిష్టాత్మకంగా సింగూర్ బ్యాక్ వాటర్ పైన ఆరు గ్రామాలను కలుపుతూ 18 కోట్ల రూపాయలతో గార్లపల్లి - తక్కడపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం తో పాటు , 42 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న తాటిపల్లి - ముక్తకేశారం ల మధ్య నిర్మిస్తున్న డబుల్ రోడ్డు , 70 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న సింగితం - కోడూరు రోడ్డు , బుదేరా - సిరూర్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు , అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ లో చేరిన ముఖ్య కార్యకర్తలు సుధాకర్ ,మాణయ్య , అమరనాథ్ ,చిన్న సిద్దన్న ,శంకరయ్య , సంగమేశ్వర్ ,మాణయ్య , ఇమామ్ సాబ్ లు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యల పట్ల నేతలు అవగాహన కలిగి ఉండాలి...
## టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నాయకులు ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి వాటిని పరిష్కరించి ప్రజలకు చేరువ కావాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచించారు. పార్టీ నాయకులు టోచర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం రోజున కూకట్పల్లి పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో కేక్ కట్ చేసి రమేష్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాన్, పౌల్, ప్రభాకర్, పి.అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 4:** జిల్లాలో మూడు దశల్లో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గురువారం సీపీ స్వయంగా పర్యవేక్షించారు.
మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందుకుంట, సైదాపూర్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బలగాలను భారీగా మోహరించినట్లు సీపీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశాలున్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సీపీ ప్రత్యక్షంగా సందర్శించారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లిబీ జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపేట, వల్భాపూర్‌బీ ఇల్లందుకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తిబీ హుజురాబాద్ మండలంలోని చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి వంటి గ్రామాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ మేరకు అదనపు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.
ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లను కూడా సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున నేర చరిత్ర ఉన్న వారిపై బైండోవర్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
పోలింగ్ కేంద్రాల పరిసరాలు మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన అన్ని సన్నాహాలు పూర్తిచేస్తున్నట్లు సీపీ గౌష్ ఆలం హామీ ఇచ్చారు.
ఈ పరిశీలనలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, కరుణాకర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.


## నామినేటెడ్ పదవుల్లో పార్టీకోసం నిరంతరం పనిచేసే నేతలకు అవకాశం కల్పించాలి..చిరుమర్తి రాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన కాంగ్రెస్ నేతలకు నామినేటర్ పదవుల్లో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తిరాజు పేర్కొన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కి 2009 నుండి కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని పార్టీలో కొనసాగుతున్న పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన బెదిరింపులు వచ్చిన భయపడలేదు అన్నారు. తనను గుర్తించి నామినేటెడ్ పదివి ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి తన బయోడేటా చిరుమర్తి రాజు అందజేశారు.

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 4:**



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. దేవాలయానికి వెళ్లిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు అర్చన చేసి తీర్థ ప్రసాదాలను సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయనకు పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కారం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాతరీ స్వామి, మాజీ జెడ్పిటీసీ రామ్ చందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుషుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు




**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా, జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యా ఆదేశాల మేరకు పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో మొదటి రోజు పురుషులకు ఐదు మందికి ఒక్కొక్కరికి ఐదు నిమిషాల లోపు కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం వల్ల దాదాపు మూడు నెలల వరకు మహిళలు పనులు చేసుకునే పరిస్థితి ఉండదని, పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నచో, రెండో రోజు నుంచి ఏవైనా పనులు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది, పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కిరణ్ కుమార్, తాలెల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సత్యనారాయణ, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి కిరణ్, నేరేడు గుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ చౌహాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో మొదలైన ఎన్నికల ప్రచారం



**తెలుగు వెలుగు భూపాలపల్లి ప్రతినిధి**
రేగొండ సర్పంచ్ అభ్యర్థులు రేగొండ, రావులపల్లి లలో ప్రజలను కలిసి వారి అభిప్రాయాలను సేకరిస్తూ, మద్దతు కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.
గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, శుభ్రమైన రహదారులు, మంచినీటి సౌకర్యం, సంక్షేమ పథకాల సక్రమ అమలుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. రాబోయే ఎన్నికలలో ఓటు వేయాలని ఎవరికి వారు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

■ భూపాలపల్లి జిల్లాలో మూడో విడత నామినేషన్ల ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్, మహా ముత్తారం, కాటారం, మలహర్ రావు మండలాలలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.
అయితే, నామినేషన్ల పర్వం మందకొడిగా కొనసాగింది. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, అర్హులైన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఎన్నికల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

■ రేగొండలో మొదలైన ఎన్నికల ప్రచారం

రేగొండ సర్పంచ్ అభ్యర్తులు రేగొండ, రావులపల్లి లలో ప్రజలను కలిసి వారి అభిప్రాయాలను సేకరిస్తూ, మద్దతు కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.
గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, శుభ్రమైన రహదారులు, మంచినీటి సౌకర్యం, సంక్షేమ పథకాల సక్రమ అమలుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. రాబోయే ఎన్నికలలో ఓటు వేయాలని ఎవరికి వారు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు."

## యువకుడి ప్రాణం తీసిన వీధికుక్కలు



**తెలుగు వెలుగు భూపాలపల్లి ప్రతినిధి**
యువకుడి ప్రాణం తీసిన వీధికుక్కలు గీసుకొండ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి శివకుమార్ (24) అర్ధరాత్రి ఒంటిగంటకు ఇంటికి తిరిగి వస్తుండగా, మచ్చాపురం-ఎలుకుర్తి మార్గంలో వీధి కుక్కలు అతని ద్విచక్ర వాహనాన్ని వెంబడించాయి. దీంతో బైక్ అదుపుతప్పి మట్టి దిబ్బను ఢీకొని రోడ్డు పక్కన ఉన్న మురికి కాలువలో పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన

» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్






**తెలుగు వెలుగు భూపాలపల్లి ప్రతినిధి**
హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. దామెర, ల్యాదెళ్ళ, ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్న రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ పర్యవేక్షించారు.

## జోహో కంపెనీలో ఉద్యోగానికి డిగ్రీ అవసరం లేదు

– జోహో ఫౌండర్ శ్రీధర్ వెంబు

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**

» డిగ్రీలు చదవాలని పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి చేయవద్దని విజ్ఞప్తి
» అమెరికాలో తెలివైన విద్యార్థులు కళాశాలకు వెళ్లడం మానేస్తున్నారని వ్యాఖ్య
» ముందు చూపు కలిగిన సంస్థలు తెలివైన వారికి అవకాశం ఇస్తున్నాయని వెల్లడి




తన కంపెనీలో ఉద్యోగానికి డిగ్రీ అవసరం లేదని జోహో కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు స్పష్టం చేశారు. ఆయన తరుచూ సామాజిక మాధ్యమాల్లో తన అభిప్రాయాలను పంచుకుంటారు. తాజాగా డిగ్రీ చదువుల గురించి 'ఎక్స్' వేదికగా స్పందించారు.
తమ సంస్థలో ఉద్యోగం పొందడానికి డిగ్రీ తప్పనిసరి కాదని ఆయన పేర్కొన్నారు. డిగ్రీ చదవాలంటూ పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి చేయకూడదని సూచించారు. ప్రస్తుతం అమెరికాలో కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులు కళాశాలలకు వెళ్లడం మానేస్తున్నారని, ముందుచూపు కలిగిన సంస్థలు వారికి అవకాశాలు కల్పిస్తున్నాయని ఆయన అన్నారు. ఒక కాగితం ముక్క కంటే ప్రతిభ, నేర్చుకోవాలనే ఆసక్తి చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. డిగ్రీల కోసం అప్పులు చేసే బదులు, ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం మేలని, దీని ద్వారా యువత ప్రపంచాన్ని చూసే విధానం మారుతుందని ఆయన అన్నారు.
ఈ తరహా మార్పును తల్లిదండ్రులు అర్థం చేసుకొని, పిల్లలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని శ్రీధర్ వెంబు సూచించారు.
మన దేశంలో ఇలాంటి ఆలోచనా ధోరణి ఉండాలని, ఉద్యోగంలోనే నేర్చుకునే అవకాశాన్ని జోహో వంటి సంస్థలు కల్పిస్తున్నాయని ఒక నెటిజన్

## మద్యం దుకాణం తరలించాలని

- ఐలాపూర్ మహిళల ఆందోళన



**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు కోరుట్ల**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో మద్యం దుకాణం తరలించాలని మహిళలు గురువారం సాయంత్రం గ్రామ ప్రధాన రహదారిపై భారీగా ధర్నా చేపట్టారు. మద్యం దుకాణం వల్ల కాలనిలో తీవ్ర ఇబ్బందులు, కుటుంబ కలహాలు, పిల్లలు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం, మహిళల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళనకారులు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు తమ సమస్యను పరిష్కరిస్తే వారికే ఓటు వేస్తామని మహిళలు పేర్కొన్నారు. "మద్యం మాకు ముప్పు… దుకాణం వెంటనే మూసేయాలి" అని వారు నినాదాలు చేశారు.

## జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- ప్రభుత్వంపై TUWJ ఆగ్రహం



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జల్లి హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల విలేకరులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్నారు. గత 20 నెలలుగా కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయకపోవడం, హెల్త్ కార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించడంపై జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు.

## రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- మెటుపల్లి బిజెపి



**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు ప్రతినిధి**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పాత బస్టాండ్‌లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ మాట్లాడుతూ, హిందూ దేవుళ్లపై అవహేళన చేసిన రేవంత్ రెడ్డి హిందువులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం, క్రిస్టియన్ మతస్తుల గురించి ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ హిందూ ఓట్లను వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువులను ఇలా అవహేళన చేయడం సరైన పద్ధతి కాదని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదని, ముస్లిం, క్రిస్టియన్ ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారా అని బోడ్ల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## చలాన్లపై రాయితీ వార్తల ప్రచారం

### అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం

ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు.ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

## గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న

### ఐదుగురు సభ్యుల ముఠా అరెస్టు



**తెలుగు వెలుగు పరకాల ప్రతినిధి**
గీసుగొండ పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు, వారికి సహకరించిన మరో నిందితుడిని 5 గురుని అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 1,60,000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లాకు చెందిన వీరిని పోలీసులు గుర్తించారు. అరెస్టుకు సంబంధించిన వివరాలను మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ గారు వెల్లడించారు.

## కోరుట్ల అయ్యప్ప ఆలయానికి విరాళం



**కొండబత్తిని అమర్ నాథ్,తెలుగు వెలుగు కోరుట్ల**
కోరుట్ల పట్టణంలో నూతనంగా రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి, పట్టణ వాస్తవ్యులు, మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, గురుస్వామి శ్రీ క్యాతం వెంకయ్య-లక్ష్మి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.21,116 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని దేవాలయం కమిటీ అధ్యక్షులు గురుస్వామి అంబటి శ్రీనివాస్ కు వారు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యవర్గం, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సభ్యులు పాల్గొన్నారు.

## చింతలపేట సర్పంచ్, ఉపసర్పంచ్ ఏకగ్రీవం

**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు మెటుపల్లి.**



మెట్ పల్లి మండలం చింతలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి తోట్ల చిన్నయ్య, ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఈ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కొత్త సర్పంచ్ గ్రామాభివృద్ధి, స్వచ్ఛత, తాగునీరు, రహదారులు, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించి, గ్రామాభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఏకగ్రీవం నేపథ్యంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఉద్యోగాల పేరిట ఎర సైబర్ క్రైమ్ ఉచ్చులో దింపడం

**మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు**
నిరుద్యోగులే వారి టార్గెట్.. విదేశాల్లో మంచి ఉద్యోగం అని చెబుతారు.. లక్షల్లో జీతం, అన్ని రకాల సౌకర్యాలుంటాయని నమ్మబలుకుతారు..విదేశాలకు పంపిస్తారు.. విదేశాల్లో ఉద్యోగం అని ఎన్నో ఆశలతో వెళ్లిన నిరుద్యోగులకు చేయకూడని పనులన్నీ చేయిస్తారు. విదేశీ ఉద్యోగం పేరుతో సైబర్ క్రైమ్ కాల్ సెంటర్లకు నిరుద్యోగ యువతను పంపుతున్న మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. నిరుద్యోగ యువతను ఆకర్శించి మోసాలకు పాల్పడుగున్న సైబర్ క్రైం ఏజెంట్ల గ్యాంగ్ ను పోలీసులు పట్టుకున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడ సైబర్ క్రైం చేయిస్తున్న ఏజెంట్ల గ్యాంగ్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మియన్మార్, థాయ్‌లాండ్‌కు తరలిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం, మైసూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి ఈ గ్యాంగ్ పై పలు కేసులు నమోదు చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో పొంచివున్న ప్రమాదంపై యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సర్పంచ్ పదవి కోసం కుటుంబ పోటీ

**– ఒకే కుటంబం నుంచి బరిలో ముగ్గురు**
తెలంగాణలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిత్ర, విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓ గ్రామంలో సర్పంచ్ బరిలో తల్లి, కూతుర్లు పోటీ చేస్తుండగా మరో చోట అన్నా, చెలలెలు పోటీ చేస్తుండడంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయపల్లిలో తల్లి, కూతురు పోటీ చేస్తుండగా గుమ్లాపూర్ లో సొంత అన్నా, చె÷-లలెలు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే, సర్పంచ్ ఎస్సీ జనరల్ కు ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బరిలో నిలబడ్డారు. తెడ్డు శివకుమార్ తో పాటు సొంత చెల్లెలు రౌట్ల స్రవంతి, స్రవంతి పెద్ద నాన్న కుమారుడు తెడ్డు రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఇక, సర్పంచ్ స్థానానికి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పోటీ చేస్తుండగా సర్పంచ్ పదవి ఎవరిని వరించబోతుందని జిల్లా ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం మరింత నిధులు కేటాయించాలి

» పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
» రాష్ట్రంలో రవాణా విస్తరణ-రోడ్డు భద్రతపై కేంద్రం పటిష్ట చర్యలు చేపట్టాలి
» వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థ విస్తరణ, రోడ్లకు నిధుల కేటాయింపు, జాతీయ రహదారులపై పెరుగుతున్న ప్రమాదాల నియంత్రణ అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ప్రధానంగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారి రవాణా & హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరి సమాధానం ఇచ్చారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ విస్తరణపై వివరాలు: దేశంలో బస్సు సేవలు, రూట్ల పెంపు రాష్ట్రాల పరిధిలోనే ఉన్నప్పటికీ, మెట్రో ప్రాజెక్టులు వంటి కీలక పట్టణ రవాణా పథకాల ద్వారా కేంద్రం సహకరిస్తోందని గడ్కరి తెలిపారు. 25 నగరాల్లో 1,083 కి.మీ. మెట్రో మార్గాలు ప్రస్తుతం నడుస్తున్నాయని, వాటిలో హైదరాబాద్ మెట్రో కూడా ఉందని చెప్పారు. 2023 ఆగస్టులో ప్రారంభించిన పీఎం%-%ఈబస్ సేవ పథకం కింద 10,000 ఎలక్ట్రిక్ బస్సులు అందించేందుకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 106 నగరాలకు 9,360 ఈ-బస్సులను ఇప్పటికే ఆమోదించినట్లు తెలిపారు.
ఈ నేపథ్యంలో వరంగల్ నగర రవాణా సేవలు కూడా మరింత మెరుగయ్యే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు సి ఆర్ ఐ ఎఫ్ కింద గణనీయ నిధులు: సెంట్రల్ రోడ్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సి ఆర్ ఐ ఎఫ్) కింద తెలంగాణకు గత నాలుగేళ్లలో కేటాయింపులు, విడుదలలను మంత్రి వివరించారు: 2022%-%23: రూ.304.27 కోట్లు (విడుదల: రూ.275.89 కోట్లు) 2023%-%24: రూ.335.09 కోట్లు (విడుదల: రూ.366.38 కోట్లు) 2024%-%25: రూ.335.58 కోట్లు (విడుదల: రూ.335.59 కోట్లు) 2025%-%26 (అక్టోబర్ 31 వరకూ): రూ.367.17 కోట్లు (విడుదల: రూ.344.49 కోట్లు)కొన్ని సంవత్సరాల్లో విడుదలలు కేటాయింపులకంటే ఎక్కువగా ఉండటానికి పాత ఖాళీ నిల్వలు సర్దుబాటు కావడమే కారణమని మంత్రి తెలిపారు. ఈ నిధులు రాష్ట్ర రహదారి సంరక్షణకు, వరంగల్ వంటి ప్రాంతాల కనెక్టివిటీకి కీలకమని వివరించారు. ప్రమాదాల నియంత్రణకు ఆధునిక ఏటీఎంఎస్: ప్రమాదాల నియంత్రణ కోసం ఎన్‌ఎచ్‌ఏఐ అత్యాధునిక ఏటీఎంఎస్ వ్యవస్థను 4%-%6 లేన్ హైవేలపై అమలు చేస్తోందని గడ్కరి అన్నారు. 24%ఇ%7 సీసీటీవీ, ఏఎన్ పి ఆర్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కోసం సోషల్ మీడియా ప్రచారాలు, ప్రముఖుల సందేశాలు, డ్రైవర్ల ఆరోగ్య శిబిరాలు, ఓవర్‌లోడింగ్%-%ఓవర్‌స్పీడ్%-%డ్రంక్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దాడులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.

# 15న హలో బీసీ చలో ఢిల్లీ

» పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
కే.యూ బీసీ విద్యార్థి సంఘల జేఏసీ కో చైర్మన్ పి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ ఈనెల 15,16 తేదీలలో బీసీల చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చి పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, తెలంగాణలో రాష్ట్ర అసెంబ్లీలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదించాలని ప్రధాన డిమాండ్ తో బీసీ జేఏసీ అష్టంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా బీసీల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఈ నెల 15,16 తేదీలో నిర్వహించే తలపెట్టిన పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు తరలిరావాలి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ చెన్నం మల్లయ్య గారు,కే.యూ బీసీ జేఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మామిడి శెట్టి నాగరాజు, బీసీ విద్యార్థుల వేదిక జిల్లా కన్వీనర్ బాబు యాదవ్,బీసీ జేఏసీ యువజన రాష్ట్ర నాయకుడు చిర్ర సుమన్,కే.యూ బీసీ విద్యార్థి సంఘాల వైస్ చైర్మన్ ఆనంద్ నేత, కె.యూ బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు నరేష్ యాదవ్, ప్రమోద్ తదితరులు ఈ పోస్ట్ ఆవిష్కరణలో పాల్గొన్నారు

# కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష..

» రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహా దివ్య పడిపూజ



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోరెడ్డి రవీందర్ రెడ్డి 18వ పడి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోతే తిరుపతి గురుస్వామి, కే వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితులు అవధారుల భాస్కర్ శర్మ, కాట్రపల్లి శ్రీకాంత్ శర్మల మంత్రోచ్చారణల మధ్య సాగిన ఈ పడి పూజ వేడుకల్లో హుజురాబాద్ పట్టణం, వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధరించిన సుమారు 300 మంది స్వాములు, 200 మంది నాను స్వాములు పాల్గొన్నారు. సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆవరణమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగింది. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటు జమ్మికుంటకు చెందిన గురుస్వామి జయేందర్ స్వామి ఆధ్వర్యంలో జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, హుజురాబాద్ శివరామకృష్ణ, కొత్తపల్లి రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజన%-%కీర్తనలు నిర్వహించగా ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. రవీందర్ రెడ్డి పడి అంటించగా ఒక్కసారిగా స్వాములు లేచి స్వామియే శరణమయ్యప్ప అంటూ కొలిచారు. అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేషారు. ఈ కార్యక్రమం హుజురాబాద్ పట్టణంలోనీ కొత్తపల్లి గ్రామంలో మొట్ట మొదటి సారిగా పెద్ద దివ్య మహా పడిపూజ నిర్వహించగా భక్తి పరవశ్యంలో గ్రామస్తులు మునిగిపోయారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 పాల్గొన్న డా. కడియం కావ్య




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేపథ్యంలో ఢిల్లీలో తెలంగాణ ఎంపీలు నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ..
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రాష్ట్రాన్ని కొత్త ప్రగతి దిశలోకి తీసుకెళ్లే కీలక వేదికగా నిలవనుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధనలో కేంద్ర%-%రాష్ట్ర సంబంధాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నందున, రాష్ట్రానికి కేంద్రం ద్వారా పథకాలు పొందే అవకాశాలు మరింత విస్తరించాయి అని తెలిపారు.
రాష్ట్రంలో మహిళా సాధికారత, సహజ వనరుల ఆధారంగా ప్రాజెక్టుల రూపకల్పన, వినూత్న సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.

# సీఎం ప్రధానితో భేటీలో రిజర్వేషన్లపై ఎందుకు చర్చించలేదు?

» బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం ప్రశ్నించారు. గురువారం కాచిగూడలో ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో అమోదం పొందిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని సీఎం ఎందుకు డిమాండ్ చేయలేదని నిలదీశారు. ప్రధానితో బుధవారం జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసిన రిజర్వేషన్ బిల్లులు కేంద్రంలో ఎందుకు పెండింగ్లో ఉన్నాయి, వీటిని ఎప్పుడు క్లియర్ చేస్తారని ప్రధానిని ఆడగకపోవడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి, రాష్ట్రపతి, గవర్నర్కు పంపించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఈ అంశంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి లేదనడానికి సీఎం ఢిల్లీ పర్యటనే సాక్ష్యమని ఆయన విమర్శించారు. ప్రధానికి సమర్పించిన వినతి పత్రంలో బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలని ప్రస్తావించకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. అలాగే రాహుల్ గాంధీతో జరిగిన చర్చల్లో పార్లమెంట్ను స్తంభింపజేయాలని, బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కోరకపోవడం దురదృష్టకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సాగిస్తున్న కపట నాటకాన్ని బీసీ సమాజం గమనిస్తోందని, వారి కుట్రలను ఎప్పటికప్పుడు బయటపెట్టి బీసీ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని గుజ్జ సత్యం హెచ్చరించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోతుల సమస్యతో రైతుల పరేషన్

## జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి

» లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,డిసెంబర్ 3**
కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని.. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయంలాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

# పేద ప్రజల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి

» బాధిత కుటుంబానికి రూ.2,50,000 ఎల్ వో సి కాపీనీ వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు
» ఆపధకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపిన శ్రీపతి సంపత్ కుటుంబ సభ్యులు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 4**
హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి సంపత్ అనారోగ్య సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,50,000 (2లక్షల 50వేల రూపాయలు) ఎల్ఓసి కాపీనీ గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం శ్రీపతి సంపత్ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి కాపీనీ అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు గారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు శ్రీపతి సంపత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సదానందం, సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం డిసెంబర్ 5 2025

## మాజీ సీఎం రోశయ్య వర్ధంతి వేడుకలు

» నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ అధికారి రాందాస్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ తాత ఖమ్మం వెంకటయ్య బుధవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి, వెంకటయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు తూం మధు, సంఘు స్వామి యాదవ్ తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం అనుపురం, బోయినపల్లి మండలం మానువాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 4**
సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం, పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారి
కృతికా నక్షత్రం పురస్కరించుకుని గురువారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని ఉమాసుతుడైన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ అర్చకులు స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారలకు నూతన వస్త్రాలంకరణ చేసి విశేష హారతి, ప్రత్యేక పూజలు చేసారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, కమిటి సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.


## పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 4**
కీర్తిశేషులు నరహరి భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని భరత్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం కొత్త పెల్లి మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , నోట్ బుక్ పండ్లు, అన్ని తరగతుల విద్యార్థులకు, నోటుబుక్ పండ్లు, పండ్లు వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో నరహరి లక్ష్మారెడ్డి, రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి, బొంగోని పరశురాములు, ప్రధానోపాధ్యాయులు భీమేష్, ఉపాధ్యాయులుశ్రీనివాస్, విజయలక్ష్మి ,హాజీ పాషా, అల్లాద్దీన్ ,అనిత, రజిని ,స్వాతి ,ఓం ప్రకాష్ ,రాజేష్ విద్యార్థులుపాల్గొన్నారు

# మెదక్ జిల్లా లోనిపలు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 4**
మెదక్ నియోజకవర్గంలోని గురువారం నాడు శివయ్య పల్లి,బోల్లారం,కోరివిపల్లి, చిన్న శంకరంపేట్, రామాయంపేట మండలకు చెందిన 500 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లిహనుమంతరావు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. వివిధ గ్రామాల నుండి సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు..గ్రామ పంచాయతీ ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలాప్రోత్సహించేందుకు, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను మెజారిటీ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావాలని ఆదేశించారు.ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# 27 అడుగుల గణపతి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 04:**
గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని టీ%-%జంక్షన్ వద్ద 27 అడుగుల ఎత్తైన శ్రీ గణపతి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మనాలి రాజ్ ఠాకూర్ పాల్గొని కొబ్బరికాయలు కొట్టి, మంత్రోఛ్ఛారణల మధ్య విగ్రహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధి కోసం ఏ పని అవసరమైతే అది వెంటనే చేసి చూపుతున్నామని, రేయింబవళ్లు మా టీమ్ పని చేస్తోందన్నారు. హైమాస్ట్ లైట్లు, డ్రైనేజీ లైన్లు, సీసీ రోడ్లు, వాటర్ లైన్లు, ప్రజలు కోరితే పని వెంటనే పూర్తి అవుతుందనే నమ్మకం ఈ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రతి వాడిలో లైటింగ్ వ్యవస్థ బలపరచడం, శుభ్రతపై దృష్టి, కాలనీల్లో రోడ్లు, ఈ పనులన్నింటినీ మా ప్రభుత్వం ప్రాముఖ్యంగా తీసుకుందన్నారు. వచ్చే నెలల్లో ఇంకా భారీ అభివృద్ధి పనులు రానున్నాయని, ప్రజలకు ఇచ్చిన ఒక్క మాట కూడా వృథా కాదన్నారు. అదేవిధంగా ప్రతిపక్షాలు ఏం మాట్లాడినా%ౌ%
రామగుండం ప్రజల అభిలాషే ఇక్కడ చట్టం.
వాళ్ల మాటలు గాలిలో ఎగిరే ధూళి లాంటివని, మేము పని చేస్తామని, వాళ్లు ఫొటోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పెట్టుకుంటారని,
అభివృద్ధి చూచే కళ్లే ప్రతిపక్షాలకు లేవన్నారు. 27 అడుగుల గణపతి విగ్రహం నిర్మిస్తున్నామని, ప్రతిపక్షాలు మాత్రం దేవాలయాల పేరుతో నాటకాలు చేయడమే తెలుసన్నారు. రామగుండం అభివృద్ధి కళ్లముందే కనిపిస్తోందని, అసూయ ఉన్న వాళ్లకే ఇది కనిపించదన్నారు. జనం ఇచ్చిన ఒక ఓటు శక్తితో రామగుండం ఎలా మారుతుందో రాష్ట్రానికి ఉదాహరణ అన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఆర్జీ 1 ఏరియా జీఎం లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు, కాంట్రాక్టర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్ గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి:



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 4**
హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి ని తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్ ప్రముఖుగా నియమించడం జరిగింది.
ఈ సమావేశంలో జాతీయ గోరక్ష సహప్రముఖ కేశవ్ జి , క్షేత్ర సంఘటన మంత్రి యాదగిరి రావు ,తెలంగాణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి రమేష్ ,
తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ ఈసంపల్లి వెంకన్న , తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు రాధాకృష్ణారెడ్డి , ఇతర ముఖ్య గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గత మూడు దశాబ్దాలకు పైగా గోమాత సేవలో పూర్తి సమయాన్ని తన జీవితాన్ని కేటాయించారనీ,ఉత్తర తెలంగాణలోని దాదాపు 6 ఉమ్మడి జిల్లాలో పర్యవేక్షణ ఎన్నో వేల గోమాత లను కబేళాల నుంచి కాపాడి ఎంతోమంది ఆసక్తి కలిగిన రైతులకు ఇస్తూ గో సేవను ప్రోత్సహిస్తూ, దేశీయ గోమాత సంతతిని కాపాడాలని కంకణం కట్టుకున్నారనీ ,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తనపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన తన జీవితంలో సింహ భాగాన్ని భారతీయ దేశి గోసంతతిని కాపాడి దాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాధాకృష్ణారెడ్డి పనిచేస్తూ వస్తున్నారు.
ఈ ఆరు జిల్లాల్లో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో కూడా కమిటీలను నియమిస్తూ ఎంతోమంది యువగోరక్షకులకు ఆదర్శంగా నిలుస్తూ వారికి ధైర్యాన్ని ఇస్తూ ప్రోత్సహిస్తూ వాళ్ళందరి వెనుక ఉండి ఆయన నడిపిస్తూ వస్తున్నారు.
రాధాకృష్ణారెడ్డి తోడ్పాటు కృషి పట్టుదల ఇవన్నీ మున్ముందు వచ్చే యువగోరక్షకులు అందరికీ ఆదర్శంగా నిలుస్తుందనీ, ఆయన భవిష్యత్తులో మరిన్ని గోమాతలను కాపాడి గో సేవలు తరించాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తూ మన అందరి తోడ్పాటు ఉంటుందని తెలిపారు.

# కొత్తపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ దత్త జయంతి వేడుకలు








**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 4**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కొత్తపెల్లి మాజీ సర్పంచి ముద్దుల రవీందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున శ్రీ దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ విజయ భార్గవ శర్మ అర్చకులు చంద్రావులు నిర్వహించారు.
ఈ ఉత్సవాల్లో శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని కడవేరుమచ్చేందర్ సరస్వతి అరకొండ విద్యాసాగర్ సౌమ్య బొద్దులమహేందర్ పల్లవి దంపతులు ఆలయానికి అందజేయడం జరిగింది, శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహం మరియు,ప్రముఖ శ్రీ దత్త పుణ్యక్షేత్రం గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్త పాదుకలను ఆలయంలో ఊరేగించి శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి ఆలయ ఆవరణలోని మేడి వృక్షం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ దత్త జయంతి వేడుకలలో భక్తులందరికీ సూధం సత్యనారాయణ శ్రీదేవి దంపతులు పులిహోర ,రవ్వ కేసరి ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ అరుణ దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం డిసెంబర్ 5 2025

# ఎన్సీసీ శిబిర ముగింపు వేడుకలో మేజిక్ రాజా బృందం సందడి









## – అలరించిన ఇంద్రజాలం, మాట్లాడే బొమ్మ ప్రదర్శనలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 04:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్ లకు శిక్షణా శిబిరం బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలలో స్థానిక కళాకారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఆనందం, ఆశ్చర్యకర ప్రదర్శనలతో నవ్వుల పువ్వులు పూయించింది. కరీంనగర్ కు చెందిన ఇంద్రజాలికులు యతిరాజ్, మల్లేశం ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను సంభ్రమాశ్చర్యంలో ముంచగా.. మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ వారిని నవ్వుల్లో తేల్చింది. కాగడాలను కర్రలుగా, కర్రలను సిల్క్ గా మార్చడం, గాలిలోనుండి కరెన్సీ, పూలు, గొడుగులు, పావురాలను సృష్టించడం, ఇలా గంట పాటు నాన్ స్టాప్ గా సాగిన మేజిక్.. క్యాడెట్లను కనురెప్ప వేయడం మర్చిపోయేలా చేయగా.. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ తన జోక్స్.. పంచ్ లతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు మాట్లాడుతూ గత పది రోజుల కఠోర శిక్షణతో అలసిపోయిన క్యాడెట్లకు ఆటవిడుపుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారని మేజిక్ రాజా బృందాన్ని అభినందించారు. అనంతరం క్యాడెట్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని భ్రస్టు పట్టించిన పార్టీలు

## – మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాందాస్ మల్లేష్ గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 4**






పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పట్టించుకోలేదని, రెండు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షులు వాలుదాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం బిజెపి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తుందని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారానే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు

# రామగుండం ఎయిర్ పోర్ట్ సాధ్యాసాధ్యాలపై సమీక్ష

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 4:**



రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి ఎయిర్ పోర్ట్ అథారిటీ బృందం గురువారం ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారుల బృందాన్ని స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధికారులతో సమీక్షించారు. అంతర్గాం మండల కేంద్రంలోని ప్రతిపాదిత 977 ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించారు. అలాగే ఎల్లంపల్లి గోదావరి నది పరిసర ప్రాంతాలు, స్పిన్నింగ్, వీవింగ్ మిల్ తదితర ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమకు చెందిన జ్యోతిభవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. అంతర్గాంలో ఎయిర్‌పోర్ట్ విషయంలో గతంలో సీఎం రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులతో సమీక్షించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో తప్పనిసరిగా ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఇప్పటికే పూర్తి స్థాయిలో ఫిజిబిలిటీ రిపోర్టు తయారు చేస్తున్నామని.. అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఎమ్మెల్యేతో అధికారులు ప్రస్తావించారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ జిల్లా ప్రాంత ప్రజలు, పారిశ్రామిక ప్రాంతాల్లోని అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తప్పనిసరిగా ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గాం మండల తహసీల్దార్ రవీందర్ పటేల్, జిల్లా ఆఫీసర్స్ మైన్స్, ట్రాన్స్కో, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఎన్టిపిసి సింగరేణి, బిల్డింగ్ డిపార్ట్మెంట్, ప్లానింగ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, జిల్లా అధికారులు, మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 4**
ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు భీమేష్, విజయలక్ష్మి, శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి , రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి బొంగోని పరశురాములు, ఉపాధ్యాయులు హాజీ పాషా, అనిత ,రజని, స్వాతి, అల్లావుద్దీన్, ప్రకాష్, రాజేష్ ,శిక్షణ పొందుతున్న చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అభ్యర్థుల ఫైనల్ లిస్ట్

## – మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి మెదక్ నర్సాపూర్.**



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థుల వివరాలు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో 160 గ్రామపంచాయతీ సర్పంచులు గాను, 16 ఏకగ్రీవం అయ్యాయని, అదేవిధంగా 1402 వార్డులకు గాని 332 ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఇందులో 14 గ్రామపంచాయతీలలో సమస్త సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు స్థానాలు ఏకగ్రీవం అవడంతో ఉపసర్పంచ్ ఎన్నికను ఈరోజు 04 డిసెంబర్ నాడు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు .
గెలిచిన పార్టీ అభ్యర్థికి కూడా ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే మిగిలిన 144 సర్పంచ్ మరియు 1072 వార్డులకు 11 డిసెంబర్ నాడు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళి పాటించి ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు.
ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు మద్యం లేక ఇతర మార్గాలను ఎన్నుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజలందరూ స్వేచ్ఛాయిత వాతావరణంలో 100% ఓటు హక్కు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 4**



అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలో బాస్కెట్బాల్ క్రీడా ఒకటని ,విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు.
ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి
ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సిద్ధార్థ, 10వ తరగతి , ముక్తహసిని 9వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. జాతీయ స్థాయి పోటీలలోను విశేష ప్రతిభను ఆకాంక్షిస్తూ పుష్పగుచ్చాలను అందజేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా దివంగత ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ :4**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ముఖ్య సలహాదారుడుగా పోషించిన వ్యక్తి కొనిజెటి రోశయ్య అని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ గుర్తు చేశారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో దివంగత నేత రోషయ్య వర్ధంతి వేడుకలను ఘనగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పెట్టిన మహనీయుడు రోశయ్య అన్నారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు సాధన నిధులనుండి ఇచ్చేవారని, 4-5 నెలలకు ఒకసారి వేతనాలు అందేవని, మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని గ్రహించి ఈ విషయంపై కులంకుశంగా చర్చించి అప్పటి ఆర్థిక మంత్రి రోషయ్య సలహాలతో ఒకటో తేదీని మున్సిపల్ ఉద్యోగులకు మున్సిపల్ కార్మికులకు అందరికీ జీతాలు అందించే విధంగా కృషి చేసిన మహనీయులు రోశయ్య అని అన్నారు. అందరికీ ఒకటో తేదీ 010 కింద జీతాలు అందించారని గుర్తు చేయించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆర్థిక మంత్రి రోశయ్య కొంతకాలం ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిస్ రాజ్ కుమార్ , టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి


**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని,డిసెంబర్ 4 :**




మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వాలంభన సాధించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ రూరల్ మేనేజర్ సాదినేని కవిరాజు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష శిలాయి స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, మహిళలు మరొకరిపై ఆధారపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్క మహిళా పారిశ్రామికవేత్తలుగా ఉద్యమ్ (ఎం ఎస్ ఎం ఈ) రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 30 మంది మహిళలకు కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు ట్రైనింగ్ మెటీరియల్, బోర్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు అజ్మీరా షారోన్, అంకరి పద్మజా తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న మరొకరు మృతి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిడిసెంబర్ 4**





ఉరివేసుకోని ఒకరు నీటమునిగి మరొకరు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్తాల్పూర్ కొప్పుల పల్లి గ్రామాల్లో గురువారం జరిగింది. హస్తాల్పూర్ గ్రామానికి చెందిన ఆవుల దుర్గయ్య 45 బుధవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన కొందరితో కలిసి సమీపంలోని హల్దీ వాగులోకి చేపల షికారికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో బుధవారం రాత్రి వాగులో గాలింపు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు గురువారం ఉదయం వాగులో దుర్గయ్య మృతదేహం కనిపించడంతో భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజుతెలిపారు. కోప్పుల పల్లి గ్రామానికి చెందిన దేవునూరి పోచమల్లు57మద్యం తాగడానికి బానిసై అనారోగ్యానికి గురికాగా సోమవారం ఆస్పత్రిలోచికిత్సలు జరిపించామని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం నుంచితమ తండ్రి కనిపించకపోవడంతోజాడ కోసం వెతకసాగగ గ్రామ సమీపంలోని హల్దీ ప్రాజెక్టు పక్కన ఓ చెట్టుకు ఉరివేసుకుని శవమై కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ముతుని కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం డిసెంబర్ 5 2025

# ప్రభుత్వంలో తగిన గుర్తింపు దక్కాలంటే స్వసంఘీయులు ఐక్యంగా ఉండాలి


– రాష్ట్ర వికలాంగుల కో-అపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**తెలుగు వెలుగు-హన్మకొండ:**
కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్ లో పెప్సీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ నివాసం లో ఏర్పాటు చేసిన తినేటి విందుకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో-అపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం ముఖ్య నాయకులతో కల్సి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందు నీ వారు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వం లో ఉన్న ఏకైక ప్రతినిధి, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ను పూల బొకే,శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ కుల ఐక్యత కోసం అందరు పాటుపడాలని, అప్పుడే ప్రభుత్వం లో గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు చింతం లక్ష్మి నారాయణ, ఆక రాధాకృష్ణ, సాయిని నరేందర్, ముడిదే వెంకటేశ్వర్లు,సందసాని నరేశ్, అచ్చ పరమేశ్వర్, బోళ్ల వీరప్రతాప్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, అప్పని సతీష్,బేడిదే అనిల్, బోలుగొడ్డు శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్, సంగని నాగార్జున,శ్రీరాం వీరయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే వైఫై,టీవీ ఛానల్స్ ఫ్రీ..

**ములుగు జిల్లా:**
తమను సర్పంచ్ గెలిపిస్తే ప్రతి ఇంటికి వైఫై, ఐదేళ్లు టీవీ ఛానల్స్ పెట్టిస్తానని హామీ ఇచ్చిన ఘటన ఏటూరునాగారంలో జరిగింది. BJP బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి భర్త చక్రవర్తి పై హామీలతో కూడిన బాండ్ రాసిచ్చారు. పంచాయతీ ఫండ్ ప్రతి రూపాయి ఖర్చు గ్రామస్థులకు తెలియజేస్తానని పేర్కొన్నారు. గోదావరి కరకట్ట లీకేజీలు అరికడతామని, సైడు కాలువలు, కోతుల బెడద నుంచి విముక్తి కలిగిస్తామన్నారు.




# జోగిపేట లో ఘనంగా శ్రీ గురు దత్త జయంతి

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టనంలొ శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా శ్రీ మాణిక్ ప్రభు మందిరం లో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ AMC చైర్మన్ డి.బి.నాగభూషణం, చాపల వెంకటేశం, గుర్రపు క్రిష్ణ, శరత్ బాబు, ఉల్వల రాజు, ఆకుల శంకర్ మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం ఆలయ అర్చకులు రమణా శర్మ, దత్తు పంతులు, శంకర్ రావు, తీర్ధ ప్రసాదాలు అన్న ప్రసాదం అందచేసారు.



# ప్రజల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పోలీసుల అవగాహన

– ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయండి
– హత్నూర ఎస్ఐ సుజిత్



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
అకాల వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ పరిదిలో రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని గుర్తించిన స్థానిక ఎస్ఐ సుజిత్ గుంతలలో కాంక్రీట్ వేయించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు వాహణదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఆలాగే హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే చట్ట రిత్య కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల షాక్

తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

» లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్
» మాతృశ్రీ హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెలలో వివిధ రకాల ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**డిసెంబర్ 9న ఉచిత సంతాన సాఫల్య శిబిరం**

మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో




ఉచిత సంతాన సాఫల్య శిబిరం హైదరాబాద్ కామినేని ఫెర్టిలిటీ సెంటర్ సహకారంతో ఏర్పాటు

**డిసెంబర్ 10న ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం**

ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ వైద్య శిబిరం, ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని డాక్టర్ ఆర్. ప్రవీణ్ వర్మ డిఎన్బిఆర్తోపెడిక్స్ వారి సహకారంతో



మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఏర్పాటు

**డిసెంబర్ 14న ఉచిత మెగా వైద్య శిబిరం**

అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట్, మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్, శాస్త్రి నగర్ లో ఏర్పాటు

**డిసెంబర్ 26న ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరం**

ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరం రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏర్పాటు

**డిసెంబర్ 30న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం**

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం హైదరాబాద్ కిమ్స్, సన్ షైన్ హాస్పిటల్స్ వారి సహకారంతో మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏర్పాటు

# ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు


– నామినేషన్ సెంటర్స్,చెక్ పోస్టుల ఆకస్మిక తనిఖీ
– రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రశాంత వాతావరణంలో ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా బుధవారం ఎల్లారెడ్డిపేట , ముస్తాబాద్ మండలలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్స్ తో పాటుగా పెద్దమ్మ స్టేజి, వెంకట్రావుపల్లి చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు



నిర్వహించే గ్రామ పంచాయతీలకు ,వార్డులకు మూడవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని , నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ కొనసాగిస్తూ, అక్రమ మద్యం,డబ్బు రవాణాలను అడ్డుకునేందుకు ప్రతీ వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. పోలీస్ సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నమని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించిన వారిపై ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించగా, 20 కేసుల్లో 209 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 158 కేసుల్లో 657 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట సిఐ లు శ్రీనివాస్, మొగిలి, ఎస్ఐలు గణేష్, అనిల్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో భారీ చేరికలు...







**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్:4**
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లంతకుంట మండలంలోని మాచినపల్లి గ్రామం, మల్యాల గ్రామంలో నుండి బిజెపి పార్టీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే సర్పంచ్ ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని వారు అభివృద్ధిని చూసి మేము పార్టీలో చేరామని టిఆర్ఎస్ నాయకుడు పర్లపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు గుడి కందుల పావని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, మండలాధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణారెడ్డి, కొలకాని రాజు, తూర్పాటి రాజు, మరియు ఉప్పుల రమేష్, బండారి తిరుపతి యాదవ్, దొంతర వీణ రమేష్ యాదవ్, పర్రెపల్లి మనమ్మ, సంపత్ రావు, సాంబమూర్తి, శ్రీనివాస్, అబిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్, కైలాసకోడి గణేష్, చేర్యాల విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బి 9 కేబుల్ ఛానెల్ మీద దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేయాలి

– మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి బాధ్యత వహించాలి
– ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి-నాగర్ కర్నూల్, డిసెంబర్ 04 :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి నడుస్తున్న బి 9 కేబుల్ న్యూస్ ఛానల్ మీద నవంబర్ 30 న సాయంత్రం దాడి చేసిన భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) కార్యకర్తలను వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్, మంగళ గిరి





యాదగిరి లు డిమాండ్ చేశారు. సంఘటన జరిగి 5 రోజులు కావస్తున్నా నింది తులను అరెస్ట్ చేయక పోవడం విచారకరం. ఛానెల్ మీద దాడి చేసిన




నిందితుల అరెస్ట్ తో పాటు వారి నుండి నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి స్థానిక మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి బాధ్యత వహించాలని కోరుతున్నాం. బి 9 ఛానెల్ మీద జరిగిన దాడిని పరిశీలించి చర్య తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఛానెల్ సీఈఓ మీద దాడి చేయడం చూస్తే ఉద్దేశ్య పూర్వక దాడి లాగే ఉందని, నిందుతుల మీద ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాము. సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల ప్రకారం నిందితుల మీద చర్యలు తీసుకోవాలి.
ఈ కార్యక్రమంలో బి 9 న్యూస్ ఛానల్ సీఈఓ రవికాంత్ పులి జ్వాలా రవి కాంత్, విలేకరులు నర్సింహా, శివ, వెంకట్, మోహన్, తిరుపతి, చంద్ర రాజు, జెట్టి తిరుపతయ్య, జెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనలు భేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 4:**
ఎన్.టి.పి.సి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మెయిన్ థీమ్.. వికసిత భారత్, ఆత్మ నిర్బర్ భారత్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సందర్భంగా డి.ఇ.ఓ. శారద పాఠశాల ప్రాంగణంలోని మదర్ ట్రీకి పెద్దపల్లి ఎన్.జి.సి. ఆధ్వర్యంలో గురువారం పూజాదులు సమర్పించి సభను ప్రారంభించారు. వృక్షాలను రక్షించడం లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని డి.ఇ.ఓ. తెలిపారు. ఈ మూడు రోజుల్లో విద్యార్థులు ప్రదర్శనల సబ్ థీమ్స్ అయిన సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, రిక్రియేషన్ మాథమాటికల్ మోడలింగ్, హెల్త్, హైజీన్, నీటి సంరక్షణ వంటి అంశాలను విద్యార్థులు 218 ప్రదర్శనలను రూపొందించారు. వీటి నుంచి సీనియర్స్ ఉత్తమ ఏడు, జూనియర్స్ ఉత్తమ ఏడు, సెలెక్ట్ చేసినారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాబోయే రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక




ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన సందర్భంగా అతిథులు తిలకించిన విద్యార్థుల ఆవిష్కరణలను, మోడల్స్, ఆవిష్కరణ స్పృహను పెంపొందించే విధంగా, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా, ఆవిష్కరణ నాయకులుగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని అతిథులు విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందించారు. అతిథులు విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విన్నూత్న రీతిలో క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహిమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి వి.హనుమంతులతో పాటు రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, సురేంద్ర కుమార్, హరిప్రసాద్, విమల, కొమురయ్య, హెచ్.ఎం.లు స్వర్ణలత, ఆగయ్య, రాంరెడ్డి, ఓదెలు, మల్లారెడ్డి, చంద్రయ్య, శ్రీనివాచారి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు నివేదిక సమర్పించారు. ముగింపు రోజు ప్రదర్శించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు, ప్రయోగాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహపురం, మల్యాల పల్లె, విలేజ్ రామగుండం, దుర్గయ్యపల్లి, ఎన్.టి.పి.సి., స్పెక్ట్రా హై స్కూల్ , సింగరేణి హై స్కూల్ 8 వ కాలనీ పాఠశాలల విద్యార్థులు దాదాపు మూడు వేల మంది ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లో అహర్నిశలు కృషి చేసిన పలు కమిటీల సభ్యుల అందరిని జిల్లా అధికారులు అభినందించారు.

# చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సూచనలు



మహబూబాబాద్ జిల్లా లో చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సూచనలుపొగమంచు వలన రోడ్డు, వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు మరియు ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుంది. ఈ చలి కాలంలో డ్రైవర్లు ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చు.గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి. (పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చు).అతివేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించండి. (ముందుగా ఉన్న వాహనాలు మరియు రోడ్డు కనిపించకపోవడం వలన మరియు వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం మరియు ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం).లోబీమ్ లైట్లను వాడండి. (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు(ఫోగ్ లైట్స్) ఉన్న యెడల, వాటిని వాడవలసినదిగా విజ్ఞప్తి).ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచండి. (దాని వలన ముందున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా మరియు వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడంలో తప్పు జరిగినా, ముందున్న వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు).నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి. (ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది).వాహనాన్నినడిపేటప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది ).కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని నడపండి. (మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు).మీ వాహనం ముందు కిటికీ అద్దాలను వెనుక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. (పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క వైపర్లను, డీఫ్రాస్టర్లను అవసరాన్ని బట్టి వాడుతూ అద్దాలను క్లియర్ గా ఉంచండి).ముందుగా ఇన్డికేటర్లను ఉపయోగించండి. (మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగా తెలిసేటట్లు జాగ్రత్త తీసుకోండి. లేని యెడల వెనుక వచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళుతుందో అంచనావేయడంలో తప్పు చేయవచ్చు. వెనుక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వండి).సడన్ బ్రేకింగ్ వేయడాన్ని నివారించండి. (చలికాలంలో రోడ్డు తడిగా ఉండటంవలన వాహనాలు స్కిడ్ అవడం మరియు స్లిప్ అవ్వడం జరుగుతుంది. నిర్దిష్ట స్పీడ్ తో వాహనాలను నడపడం వలన, స్లిప్పరీ రోడ్ల నుండి వాహనాలు స్కిడ్ కాకుండా నివారించవచ్చు. సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పేప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్లయ్ చేయండి).

# జిల్లాలో కార్మిక శాఖ రెగ్యులర్ అధికారులను నియమించాలి: యల్క సోమయ్య గౌడ్




రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను దృష్టిలో పెట్టుకొని కార్మిక శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘ పట్టణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలోని తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో ఇప్పటివరకు సుమారు 1 లక్ష 36 వేలకుపైగా భవన నిర్మాణ కార్మికులు నమోదయ్యారని, అయితే వారి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు జిల్లాలో ఒక్క రెగ్యులర్ అధికారి లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కొరత కారణంగా కార్మికుల రెన్యువల్ ప్రక్రియ తీవ్రంగా ప్రభావితమైందని, ఇప్పటికే 65 వేలకుపైగా కార్మికులు రెన్యువల్ కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అందువల్ల ఖాళీగా ఉన్న సంక్షేమ శాఖ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరగనున్న సీఐటీయూ రాష్ట్ర నాలుగవ మహాసభలకు ప్రతినిధిగా హుజూర్నగర్ పట్టణానికి చెందిన ఆయనను రాష్ట్ర కమిటీ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధనావత్ నెహ్రూ, పెయింటింగ్ వర్కర్స్ నాయకులు తురక నరేష్, అమరబోయిన నాగేంద్రబాబు, యమాల శ్రీను, బాబా, సారయ్య, కుంచె సైదమ్మ, కోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హస్త కళా అనేది చేతులతో చేసే కళాఖండాల ప్రదర్శన

**-మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**





గ్రేటర్ హైదరాబాద్ ఎల్బీనగర్ జోన్ ఘట్కేసర్ ఘనపూర్ లోని చైల్డ్ గార్డెన్ సెంటర్ చిన్నారు చేసిన "హస్త కళా ప్రదర్శన" సందర్శించిన ఘట్కేసర్ మున్సిపాల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ హస్త కళా అనేది చేతులతో చేసే కళాఖండాల ప్రదర్శన.ఇందులో చేనేత వస్త్రాలు,చెక్క బొమ్మలు,గిరిజన కళలు వంటివి ఉంటాయి.ఇలాంటి ప్రదర్శనలు తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది, ప్రపంచ వ్యాప్తంగా చాలా పురాతనమైన కళా రూపం.భారతదేశంలో ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన వస్త్రాలు,బొమ్మలు ఉన్నాయి.కొండపల్లి బొమ్మలు,దేవుని ప్రతిమలు,గాజులు లాంటివి తయారు చేసి వారి కళా ఇలా అందుబాటులో తీసుకువచ్చారని,ఉపాధ్యాయులు సైతం చిన్నారుల కు ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలుపుతూ.అనంతరం చిన్నారులకు బిస్కెట్ చాక్లెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,ఎస్సై హీన,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ కబడ్డీ జట్టుకు బీబీనగర్ యువ క్రీడాకారులు






యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో నిర్వహించిన జూనియర్ బాలుర జిల్లా జట్టు సెలెక్షన్ ట్రయల్స్ లో బీబీనగర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు అంబటి అర్జున్,టి.శివ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నారు.జిల్లా వ్యాప్తంగా 100 మందికి పైగా క్రీడాకారులు హాజరైన ఈ ఎంపికల్లో అంబటి అర్జున్ మరియు టి.శివ తమ రైడింగ్,డిఫెన్స్ నైపుణ్యాలతో మెరిసి సెలెక్టర్ ల దృష్టిని ఆకర్షించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5 నుంచి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లా జరిగే 31 జిల్లాల 51వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో యాదాద్రి భువనగిరి తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య (రిటైర్డ్ పి.డి) వెల్లడించారు.అర్జున్ మరియు శివ ప్రతిభను తీర్చిదిద్దడంలో కోచ్ రాము యాదవ్ కీలక పాత్ర పోషించినందుకు గ్రామ ప్రజలు మరియు యువత ఆయనను అభినందించారు.రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో అర్జున్,శివ మరింత శ్రేష్ఠ ప్రతిభ కనబర్చి,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 49 ఏజి సర్వీసు సేవలను సద్వినియోగం చేసుకోండి : రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్




సికింద్రాబాద్ నుండి ఆరాంఘర్ ఎక్స్ రోడ్ వరకు నూతన సర్వీసు 49 ఏజి ను ప్రారంభం చేయడం జరిగిందని గురువారం రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ తెలిపారు. సికింద్రాబాద్ మీదుగా ప్యాట్ని , పారడైజ్, రసూల్ పుర, ప్రకాష్ నగర్, శ్యామ్లాల్, సోమాజిగూడ, రాజ్ భవన్, ఖైరతాబాద్, లకిడికపూల్, నాంపల్లి, అఫ్జల్గంజ్, హైకోర్టు, బహదూర్పుర, జూపార్క్, ఆరాంఘర్ వరకు సర్వీస్ ఉంటుందని అన్నారు . ప్రజలందరూ టీజీఎస్ఆర్టీసీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగపరచుకోవాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ కోరడం జరిగినది.

## మాడుగుల ప్రభాకర్ రెడ్డి తల్లి మాడుగుల లక్ష్మమ్మ దశదిన కర్మ పాల్గొన్న చింతల రెడ్డి బుడిగ బిక్షం గౌడ్



పోచంపల్లి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి గారి తల్లి మాడుగుల లక్ష్మమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమం పెదగూడెం గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కాంధాటి భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్టీ పోచంపల్లి మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి,పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లింగస్వామి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,నోముల ఉపేందర్ రెడ్డి,మోతే మనోహర్ ఉన్నారు

## గంగారం సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన వీరా నాయక్.



గంగారం గ్రామ సర్పంచ్ గా మునావత్ వీరా నాయక్ గురువారం సిరిగిరి పురం పంచాయతీ కార్యాలయంలో తన నామినేషన్ ను దాఖలు చేశారు. గంగారం గ్రామ ప్రజలు సర్పంచ్ గా మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు.

## గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు గురువారం నాడు 209 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చుపై అధికారుల వివరణ



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రైతు వేదికలో ఎన్నికల అధికారులు ఎంపీడీవో విజయ్ కుమార్ సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి పంచాయతీరాజ్ జేఈ ఉమామహేశ్వరి రావు పర్యవేక్షణలో సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను వివరించారు. ఇందులో సర్పంచ్ అభ్యర్థులు రూ 5 వేల నుండి రూ1,50,000 వరకు వార్డు మెంబర్లు రూ 5000 నుండి రూ30,000 వేల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు, ఏమైనా ఖర్చు చేసే విషయాలలో సందేహాలు ఉంటే సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి (9963215075) నీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వర్డ్ నంబర్ పోటీ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి::

**●రైల్వే, బస్ స్టేషన్లు లలో నిఘా పెంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి,**

**●అన్ని విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని,**

**●జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి నేషనల్ నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని, ముఖ్యంగా యువత మేల్కొని డ్రగ్స్‌ను వదులుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్యం, రెవెన్యూ, విద్య, అటవీ, డ్రగ్స్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, మార్కెటింగ్, అటవీ, పోలీసు అన్ని చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా పెట్టాలని చెప్పారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఈవోలతో శిక్షణా అవగాహన కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరూ వైద్యాధికారులు, ఏరియా హాస్పిటల్స్, సీహెచ్‌సీలలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీసు శాఖకు అందజేయాలని సూచించారు. అలాగే వీఆర్‌ఏ, వీఆర్‌వోలకు గ్రామాల్లో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.
జిల్లాలో విస్తృత ప్రత్యేక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ల నాణ్యత ప్రమాణాలు, మందుల చిట్టి లేకుండా మందులు లేకుంటే ఎట్టి పరిస్థితిలో మందులు పంపిణీ చేయబడదని సంబంధిత మెడికల్ షాపుల యజమానులకు తెలిపాలని అన్నారు,
సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు,ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై

**●డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం**





గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ , రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్కూల్స్ ఉన్నవిద్యార్థులందరినీ పరీక్షించి, ఏమైనా రుగ్మతలు ఉంటే, జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపించాలని, రిఫరల్ కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గాని, ఎంజీఎం హాస్పిటల్ గాని పంపించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మానసిక రుగ్మతలు ఉంటే, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ వద్ద కౌన్సెలింగ్ తీసుకోవాలని, అదేవిధంగా పిల్లలకు దంతాల సమస్యలు ఉన్న, వినికిడి సమస్యలు ఉన్న, జిల్లాలోని ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి పంపించి చికిత్సలు అందించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ సతీష్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈఓ రామకృష్ణ, డి ఈ ఐ సీ సిబ్బంది, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## చిన్నగూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ నుండి బత్తేం రమేష్

**●అధికారికంగా ప్రకటించినా ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



కాంగ్రెస్ పార్టీ నుండి చిన్నగూడూరు గ్రామం పార్టీ అధ్యక్షుడు బత్యెం రమేష్ ను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అధికారికంగా ప్రకటించడం జరిగింది రామచంద్రనాయక్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు నుండి సర్పంచి లేక గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సర్పంచులు లేకుండా కూడా మా కార్యకర్తలు సొంత ఖర్చులతోటి గ్రామ అభివృద్ధికి సహకరించారని నిజ మైన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వెన్నుదండగా ఉంటుందని బత్యెం రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని డాక్టర్ రామచంద్రనాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రావుల రంగారెడ్డి, చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మాజీ సర్పంచి కంచనపల్లి విరమ్మ వెంకన్న , ఎసిసెల్ మండల నాయకులు వడ్లకొండ ఆదాం, సుదగాని నాగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపెల్లి జివన్, జినక శేఖర్, గాడిపెల్ల అనిల్, నిరంజన్, శ్రీనివాస్, వెంకన్న,తధీతరులు పాల్గోన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న రోటరీక్లబ్

**●వికలాంగునికి కింటా బియ్యం, బట్టలు అందజేత**

**●కృత్రిమకాలుకు పూర్తి సహాయ సహకారం**




మహబూబాబాద్‌ధర్మన్న కాలనీ.
ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్న మహబూబాబాద్ రోటరీక్లబ్ మరోమారు మానవత్వాన్ని చాటుకుంది. ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి దయనీయ జీవితం గడుపుతున్న ధర్మన్న కాలనీకి చెందిన సుధాకర్ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. సంస్థ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో కింటా బియ్యంతో పాటు బట్టలను అందజేసినట్లు ట్రెజరర్ శంతన్ రామరాజు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత నెల ముప్పయో తేదీన రోటరీక్లబ్ నిర్వహించిన మెగాక్యాంపు ద్వారా సుధాకర్ అనే నిరుపేద వికలాంగునికి కృత్రిమకాలు అమరుస్తున్నట్టు తెలిపారు. అత్యంత దుర్భరంగా ఉన్న అతని ఆర్థిక స్థితికి చలించిపోయిన రోటరీక్లబ్ సభ్యులు వంట సామగ్రి అందించి వారికి ధైర్యాన్ని చెప్పామన్నాడు. రోటరీక్లబ్ అంటేనే భరోసా, నమ్మకం అని అన్నాడు. మానుకోట జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా అలుపెరుగని సేవలు అందిస్తున్నామని అన్నాడు. జిల్లాలో పాఠశాలలకు, తండాలకు, ఏజన్సీ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో సైతం రోటరీ సేవలు విస్తరించాయని అన్నాడు. స్ఫూర్తిదాయకమైన సేవల్లో మహబూబాబాద్ రోటరీక్లబ్ ముందుకెళ్తోందని అన్నాడు.
అనంతరం సహాయం అందుకున్న సుధాకర్ కుటుంబం రోటరీక్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఇంకా ఈకార్యక్రమంలో ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బిక్కి వెంకటేశ్వర్లు, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు స్వప్న, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల మల్లమ్మ..




అమీర్ పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల మల్లమ్మ గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి అభిమానించి గెలిపిస్తే గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ పటేల్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా ఉప సర్పంచ్ గా ఉండి గ్రామానికి ఎన్నో సేవలు చేశానని ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి గ్రామాన్ని అగ్ర భాగాన నిలుపుతానని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై గ్రామ సర్పంచిగా గెలిపించాలని ఆయన కోరారు.

## ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు

**ఎండపల్లి నామినేషన్ సెంటర్ ని పరిశీలించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**




ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా ఈరోజు జగిత్యాల డిఎస్పి రఘుచందర్ ఎండపల్లి మండలంలోని ఎండపల్లి నామినేషన్ కేంద్రము,రాజారంపల్లి ఎలక్షన్ కేంద్రాలను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి,సిబ్బందికి తగు సూచనలను సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినామని తెలిపినారు. డీఎస్పీ వెంట ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి,వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్,ధర్మపురి ఎస్సై%-%2 రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రిలో 'మానే' విస్తృత ప్రచారంలి ...!

**పెద్ద ఎత్తున స్వాగతిస్తున్న ప్రజలు.**

**టిఆర్ఎస్, సిపిఎం, జిడిపి, ఆదివాసి జేఏసీ కూటమికి వస్తున్న స్పందన తోమానె విజయంఖాయమని విశ్లేషకులఅభిప్రాయ0 దీంతో ప్రచారాన్ని ఉదృతం చేస్తున్న కూటమి నేతలు.**





భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ స్థానం దాదాపు బిఆర్ఎస్ పరమైనట్లేనని ప్రజల ఆశీర్వాదాన్ని చూస్తే అలాగే అనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ సంయుక్త కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం ప్రజలకు తెలిసిందే, ప్రజలందరి తో సన్నిహితంగా ఉండే,బిఆర్ఎస్ బలపరుస్తున్న విద్యావంతుడు, సౌమ్యుడుఅయినమా నెరామకృష్ణ సర్పంచ్ అభ్యర్థిగాకావడంతో పట్టణంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. గురువారం భద్రాచలం పట్టణంలోని 9,11,18,19, 20 వార్డుల్లో మానే రామకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు.ఆయా వార్డుల్లో ప్రజలు మానేకు బ్రహ్మరథం పట్టారు.
భద్రాచలాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దు తామని ప్రజలకు తెలిపారు.
ఈ సందర్భంగా మానే మాట్లాడుతూ... తనకు సర్పంచిగా అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతానని వెల్లడించారు ఎప్పటికప్పుడు సమస్యలను తక్షణమే పరిష్కరించి పుణ్యక్షేత్రం అంగరంగ వైభవంగా ఉండేలా శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు మానే గెలుప అభివృద్ధికి మలుపు.రావులపల్లి రాంప్రసాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మానే గెలుపు అభివృద్ధికి మలుపు అని బిఆర్ఎస్ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని లంబాడి కాలనీ, రిక్షాకాలనీ, జగదీష్ కాలనీలలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని ఆయన పరిశీలించారు. నాయకులకు, కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని కొందరు ధన దాహంతో కుట్రలకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానే గెలుపు తథ్యమని దీన్ని ఎవరు ఆపలేరని ఆయన వెల్లడించారు. బి.ఆర్.ఎస్, సిపిఎం,గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఎసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వార్డులు తిరుగుతూ తమ కూటమి పార్టీలకు చెందిన సర్పంచ్,వార్డు మెంబర్లను గెలిపించుకోవటానికి పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారని మా కూటమిని ప్రజలు స్వాగతిస్తున్నారని కూటమి నేతలు తెలిపారు.

## చిరు వ్యాపారి -చిరు సహాయం

**శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్ దాతృత్వం**





మన సంపాదనలో కొంత పేదలు కూ సహాయం అందిస్తే దేవుని దీవెనలు తప్పకుండా ఆ సహాయం చేసిన వ్యక్తి కి దక్కుతాయి అని మన పూర్వికులు ద్వారా తెలుసుకున్నాం
సరిగ్గా అదే బాటలో మానవ సేవే మాధవ సేవగా భావిస్తు.. చంద్రునికో -నూలు పోగు లాగా కొంత పేద కుటుంబం అపదలో వుంది అని తెలిసి హృదయం చలించి పోయి ఈ చిన్న సహాయం అందించినారు మధిర కు చెందిన శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్
వివరాల్లోకి వెళితే మధిర పట్నం లొ సాయి బాబా గుడి రోడ్ లొ వున్నా శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్ దెందుకూరు కాలనీ లో దీర్ఘకాలిక అనారోగ్యం తో తెలంగాణ ప్రభుత్వం హాస్పటల్లో వైద్యం పొంది బెడ్ రిటర్డ్ గా వున్న గొల్లమందల నిఖిల్ కు రెండు నెలలకు సరిపడ బియ్యం సరుకులు లంకా కొండయ్య ద్వారా ఆ కుటుంబం నేపథ్యం తెలుసుకొని వారికి డాక్టర్ పృథ్వి రాజ్నాయక్, సీ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కొండయ్య చేతులు మీదగా వారికీ నిత్య అవసర సరుకులు అందించినారు
ఈ సహాయం చేసిన శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లు గార్కి ఆ కుటుంబం హృదయం పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సహాయకార్యక్రమాలు మానవతా దృక్పథం ఉన్నవారు అందరూ వక్కరు చేయాలని కొండయ్య డాక్టర్ బృందం తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**





రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, జైపూర్ సి.ఐ. నవీన్ కుమార్, లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి మంచిర్యాల జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు

# అభివృద్ధి మా ధ్యేయం-ప్రజాసేవే మా లక్ష్యం : పాయం వెంకటేశ్వర్లు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు అలాగే గ్రామస్థాయి సమస్యల పరిష్కారం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల నమ్మకం అని, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, గృహ నిర్మాణాలు, శుద్ధి నీటి సదుపాయం రోడ్లు-డ్రైనేజీ వంటి కీలక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ , మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , మండల నాయకులు ఎర్ర సురేష్, కునుసోత్ సాగర్, సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య,కార్యకర్తలు ,మహిళలు, యువకులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి,

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. మంచిర్యా జిల్లాలో 6 మంది సర్పంచ్ లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పాకింగ్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృతి విద్యా కోర్సుల ప్రతిభ పత్రాల అందజేత

**●ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డిశు భాకాంక్షలు**



హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో పనిచేస్తున్న ఆదర్శ పాఠశాల ,జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సుల ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన విద్యార్థినీ%-%విద్యార్థులకు ప్రతిభ పత్రాల ప్రదాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్యూటీ, వెల్నెస్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాలలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి శు భాకాంక్షలు తెలుపుతూ ప్రతిభ పత్రాలు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ,వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన యువతకు భవిష్యత్తులో విస్తృతమైన అవకాశాలు నిలిచివున్నాయి. సాంప్రదాయ విద్యతో పాటు జీవనోపాధికి దోహదపడే వృత్తి విద్య విద్యార్థులను మరింతగా సమర్థులుగా తీర్చిదిద్దుతుంది. ప్రభుత్వం కూడా వృత్తి విద్యకు ప్రాధాన్యతను పెంచుతూ అనేక అవకాశాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా తమను తాము అప్‌డేట్ చేసుకుంటూ సామాజిక అవగాహనతో ముందుకు సాగాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఏఎంఓ మదన్మోహన్, ఒకేషనల్ టీచర్లు శివకుమార్, కృష్ణవేణి, పిఆర్టియు జిల్లా,మండల బాధ్యులు, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య కు సన్మానించిన

**బి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్**



కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బిర్లా ఐలయ్య గారు పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీల ముద్దుబిడ్డ జిల్లా అధ్యక్షులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మలరామవరం మండలం ప్రభుత్వ విప్పు జిల్లా అధ్యక్షులు బిర్లా ఐలయ్య విస్తృత పర్యట సర్పంచులు గెలుపు కొరకు అన్ని గ్రామాలకు ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఇవాళ సన్న బియ్యం గాని రేషన్ కార్డులు గాని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రుణమాఫీ 200 యూనిట్లు కరెంటు ఉచితం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన వ్యక్తి గెలిపించుకొని అభివృద్ధి గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజీద్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బత్తిని జితేందర్, డాకూర్ ప్రకాష్, రాజశేఖర్, సురేందర్, రాజు గౌడ్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చిదిద్దుతా..

.

**చందుపట్ల ఆదర్శ గ్రామ అభివృద్ధి దే నా దేయం....**



భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామనికి చెందిన చిన్నం కృష్ణవేణి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరచడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రోడ్లు డ్రైన్లు సిసి రోడ్లు కమ్యూనిటీ హాళ్ళ లైబ్రరీ పార్కులు వాటర్ ఫిల్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గీత కార్మికుల పింఛన్లు వితంతువులు వృద్ధుల వికలాంగుల పింఛన్లు 60 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పెంచాలని మంజూరు చేస్తానని ఎమ్మెల్యే సహకారంతో గ్రామము అభివృద్ధి పథంలో ముందు తీసుకెళ్తానని తెలిపారు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు 200 యూనిట్ కరెంటు 500 సిలిండర్ గ్యాస్ సన్న రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు మొదటిసారిగా బీసీ జనరల్ కోటాలో సర్పంచ్ అభ్యర్థి గా చిన్నం కృష్ణవేణి వెంకటేష్ బరిలో ఉన్నానని గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి దీవించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి బ్యాంకు డైరెక్టర్ సుబ్బూర్ మహేష్, నరేష్ రెడ్డి,పులి రాజు చిన్నం రవి జముల్ల కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ మోసాలపట్ల జాగ్రత్త వహించాలి:

**(సైబర్ అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి).**




మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ పాణిని హై-స్కూల్లో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు విద్యార్థులను మరియు స్కూల్ యాజమాన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సమాజంలో ఎక్కువగా విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఆన్లైన్/డిజిటల్ అరెస్టులు ఉండవని తెలియపరచినారు. ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు, మరియు విద్యార్థులతో కలిసి ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేశారు, మరియు విద్యార్థులయొక్క ఉన్నత భవిష్యత్తు కొరకై విలువైన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సుమారు 100 మంది విద్యార్థులు మరియు సైబర్ క్రైమ్స్ ఎస్సై బి. కరుణాకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో ఇరుముడి మహోత్సవం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలదారుల ఇరుముడి మహోత్సవం గురువారం వైభవంగా సాగింది. ఈ ఇరుముడి కార్యక్రమాన్ని బయ్యారం సాయిబాబా ఆలయం అర్చకులు, గురు స్వామి ప్రసాద్ శర్మ భక్తిశ్రద్ధలతో, అయ్యప్ప నామ భజనలతో కన్నుల పండుగ గా నిర్వహించడం జరిగింది. మండల కాలం పాటు నియమాల మాలతో కఠిన దీక్షలు చేసిన అయ్యప్ప దీక్షాధారులు హరిహరసుతుడికి ఇష్టమైన ఇరుముడిని గురుస్వామితో కట్టించుకుని ప్రత్యేక పూజలు చేసిన తదుపరి శబరిమల యాత్రకు బయలుదేరారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456